అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

epaper. aksharakalam. com
# అక్షర కలం
తెలుగు దినపత్రిక
aksharakalam@gmail.com
AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 160 | 03-09-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00



## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. అమెరికా దాడులతో మళ్లీ అనిశ్చితి ఏర్పడింది. మంగళవారం రాత్రి అమెరికా దాడులు చేయడంతో ఇరాన్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. ఇందుకు సంబంధించి ఇరాన్ మీడియాలో పలు కథనాలు వెలువడ్డాయి.

వివరాలు 2లో.



## నేపాల్‌లో మళ్లీ వర్షాలు

నేపాల్‌కు మరోసారి వరద ముప్పు పొంచి ఉంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా మూడు ప్రధాన నదులలో నీటి మట్టాలు డేంజర్ మార్క్‌ను దాటాయి. నేపాల్ వరద అంచనా విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం.. నదులలో నీటి మట్టాలు హెచ్చరిక స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి.



## కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

- ఎటు చూసినా విధ్వంసం, వికృతం
- జలద్రోహం చేస్తున్న జలగల పాలన
- అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో
- భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమిషన్లు
- వెయ్యిరోజుల్లో 4.50లక్షల కోట్ల అప్పులు
- రుణమాఫీ, పెన్షన్లు, ఉద్యోగాలు అన్నీ మోసపూరిత హామీలే
- కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యిరోజుల పాలనపై బిఆర్ఎస్ ఛార్జ్‌షీట్
- సిఎం రేవంత్ పాలనపై నిప్పులు కక్కిన కెటిఆర్

వార్త 2లో

## ఇన్వెస్ట్ తెలంగాణలో రక్షణ ఎక్స్‌పో ప్రారంభించండి

**కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం రేవంత్ వినతి**

**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు హాజరుకావాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా ఈ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.**

ఈ సదస్సులో భాగంగా నిర్వహించే రక్షణ ఎక్స్‌పో – 2026ను ప్రారంభించాలని రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం రక్షణ శాఖ మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వీరు చర్చించారు. రక్షణ ఎక్స్‌పోలో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక సదస్సుతో పాటు ప్రతిష్టాత్మక ఎయిర్ షో, పారిశ్రామిక ప్రదర్శన, భూ రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ÷శిశవ్యాప్తంగా రక్షణ రంగంలోని పరిశ్రమలు, స్టార్టప్‌లు, యువ శాస్త్రవేత్తలు పాల్గొనే రక్షణ ఎక్స్‌పోకు హాజరై మార్గనిర్దేశర చేస్తే, వారికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని రాజ్‌నాథ్‌సింగ్‌తో సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించే రక్షణ ఎక్స్‌పో – 2026కు స్వాగతం పలికేందుకు తమ ప్రభుత్వం ఎదురుచూస్తోందని అన్నారు.



వార్త 2లో



## వెయ్యిరోజుల అభివృద్ధిపై చర్చకు రండి

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు సంబంధించి బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్‌పై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి లిస్ట్‌ను మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుకు వాట్సాప్‌లో పంపిస్తున్నట్లు చెప్పారు.

రాజీనామా కోరలేదు..

## అధిష్ఠానం నిర్ణయం కోసం వేచి చూస్తున్నా



కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పిలుపురావడంతో ఢిల్లీకి వెళ్లిన మంత్రి కొండా సురేఖ.. పలువురు పార్టీ పెద్దలతో భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా ఈరోజు (బుధవారం) ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో మంత్రి సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సురేఖ మాట్లాడుతూ.. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశానని.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఇంకా మాట్లాడలేదని అన్నారు.

## 22ఎ భూములపై అసెంబ్లీలో ఏం మాట్లాడతారో రండి..

**బీఆర్ఎస్‌కి పొంగులేటి సవాల్**



22ఎ భూములపై అసెంబ్లీలో చర్చిద్దామని.. బీఆర్ఎస్ నేతలు సభలో ఏం మాట్లాడతారో మాట్లాడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవాల్ చేశారు. 22ఏ భూములను అడ్డుపెట్టుకుని దందాలు చేస్తామంటే కుదరదని హెచ్చరించారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ప్రతిపక్ష పాత్రను విస్మరించాయని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వెయ్యి రోజులు పూర్తి చేసుకుందని తెలిపారు. కేసీఆర్ హయాంలో రూ.8.21 లక్షల కోట్ల అప్పులు చేశారని ధ్వజమెత్తారు. ఈరోజు (బుధవారం) హైదరాబాద్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిట్‌చాట్ చేశారు.

## రాష్ట్రపతితో నితిన్ నబిన్ భేటీ

న్యూఢిల్లీ, : రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ భేటీ అయ్యారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించినట్లు సమాచారం. ఇటీవల బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్ మర్యాద పూర్వకంగా రాష్ట్రపతిని కలిసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను నితిన్ నబిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈరోజు నేను గౌరవనీయ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారిని మర్యాదపూర్వకంగా కలిశాను. యన సౌమ్య స్వభావం, దేశానికి చేసిన అచంచలమైన సేవ మనకు ఎంతో నేర్పుతాయి. ఆయన మార్గదర్శనం మన దేశం, సమాజం యొక్క ఉన్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయడానికి మనకు నూతన శక్తిని, స్ఫూర్తిని ఇస్తుంది.' అని నితిన్ నబిన్ రాసుకొచ్చారు.



## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

### అమెరికా, ఇరాన్‌ల మధ్య పరస్పర దాడులు

టెహ్రాన్, అక్షరకలం ప్రతినిధి

పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. అమెరికా దాడులతో మళ్లీ అనిశ్చితి ఏర్పడింది. మంగళవారం రాత్రి అమెరికా దాడులు చేయడంతో ఇరాన్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. ఇందుకు సంబంధించి ఇరాన్ మీడియాలో పలు కథనాలు వెలువడ్డాయి. ఇరాక్, జోర్డాన్‌పై ఇరాన్ ప్రత్యేక సైనిక దళం ఐఆర్‌జీసీ దాడి చేసింది. కువైత్, బహ్రెయిన్‌లో కూడా పేలుళ్లు సంభవించాయి. సిరిక్ ప్రాంతంలో అమెరికా దాడి వల్ల ఓ పెళ్లింట విషాదం సంభవించిందని ఇరాన్ మీడియా పేర్కొంది. ఓ చిన్నారి సహా నలుగురు మృతి చెందారని, 50 మంది గాయపడ్డారని తెలిపింది. ఈ ఉదంతంపై ఇరాన్ సుప్రీం లీడర్ మండిపడ్డారు. యూఎస్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. యూఎస్‌కు తమ సైన్యం మర్చిపోలేని గుణపాఠం చెబుతుందని ఐఆర్‌జీసీ ప్రతినిధి హుస్సేన్ మొహబి పేర్కొన్నారు. ఈ దాడులు ఎందుకు చేశామా? అని చింతించేలా చేస్తామని హెచ్చరించారు. అయితే, హోర్ముజ్‌లో కమర్షియల్ నౌకలపై ఇరాన్ దాడి చేసే ప్రయత్నం చేయడంతోనే తాము దాడులు చేయాల్సి వచ్చిందని యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకూ దాడులు కొనసాగాయని పేర్కొంది. ఇక తమ భూభాగం వైపు వస్తున్న 13 బాలిస్టిక్ మిసైల్స్‌ను మార్గమధ్యంలోనే ధ్వంసం చేశామని జోర్డాన్ మిలిటరీ పేర్కొంది. మరో మూడు మిసైల్స్ నిర్మానుష్య ప్రాంతంలో కూలిపోయాయని తెలిపింది. ఇరాన్ దాడుల వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని చెప్పింది. బుధవారం ఉదయం ఇరాన్ ప్రయోగించిన పలు మిసైల్స్‌ను అడ్డుకున్నామని మరో ప్రకటనలో కువైట్ తెలిపింది. బహ్రెయిన్‌లో కూడా పేలుళ్లు సంభవించినట్టు తెలిసింది. అమెరికా దాడుల్లో చిన్నారి మరణించినట్టు ఇరాన్ మీడియాలో వార్తలు రావడంపై యూఎస్ సెంట్‌కామ్ ప్రతినిధి స్పందించారు. ఇరాన్ దళాల లాగా తాము సామాన్య పౌరులను ఏనాడు టా÷-గ్గ్÷ట్ చేయలేదని స్పష్టం చేశారు.

## నేపాల్‌లో మళ్లీ వర్షాలు

### ఉప్పొంగుతున్న మూడు ప్రధాన నదులు

ఖాట్మాండ్,ˉ, అక్షరకలం ప్రతినిధి

నేపాల్‌కు మరోసారి వరద ముప్పు పొంచి ఉంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా మూడు ప్రధాన నదులలో నీటి మట్టాలు డేంజర్ మార్క్‌ను దాటాయి. నేపాల్ వరద అంచనా విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం 6 గంటల సమయంలో సున్ కోషి, బుధి గండకి, మహాకాళి నదులలో నీటి మట్టాలు హెచ్చరిక స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. దీంతో మధ్య, పశ్చిమ, తూర్పు ప్రాంతాల ప్రజలకు అధికారులు వరద హెచ్చరికలు జారీ చేశారు. లామ్‌జంగ్ జిల్లాలోని మార్స్యాంగ్డి నదిలో కూడా నీటి మట్టం మంగళవారం అర్ధరాత్రి డేంజర్ మార్క్ దాటిందని అధికారులు వెల్లడించారు. ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ సూచించింది. దేశంలోని అనేక ప్రాంతాల్లో నిరంతరం వర్షాలు కురుస్తుండడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. బుధవారం నాటికి నేపాల్, టిబెట్‌లలో కలిపి మరణాల సంఖ్య 1,130కి పెరిగింది. ఇప్పటి వరకు 1,113 మృతదేహాలకు పోస్ట్‌మార్టం.. చట్టపరమైన గుర్తింపు పక్రియలు పూర్తయ్యాయని అధికారులు వెల్లడించారు. 95 మృతదేహాలను బంధువులకు అప్పగించామన్నారు. గుర్తింపులేని 911 మృతదేహాల వివరాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశామన్నారు. ఇప్పటి వరకు 6,541 మందిని రక్షించగా..4,858 మంది గల్లంతయ్యారు. 7,912 మంది సిబ్బంది గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారు.

## వెయ్యిరోజుల అభివృద్ధిపై చర్చకు రండి

### బిఆర్‌ఎస్‌కు మంత్రి అడ్లూరి సవాల్

హైదరాబాద్,

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు సంబంధించి బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్‌పై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి లిస్ట్‌ను మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుకు వాట్సాప్‌లో పంపిస్తున్నట్లు చెప్పారు. ఛార్జ్‌షీట్ కాదు దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్‌లో అబద్దాలు మాత్రమే ఉన్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను హరీశ్ రావు, కేటీఆర్, కేసీఆర్‌కు రిపోర్ట్ పంపిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వెయ్యి రోజుల పాలనపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను అమలు చేస్తూనే కొత్త పథకాలు కూడా ఇస్తున్నామని చెప్పారు. 'మాకు ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. అప్పుడే కేటీఆర్‌కు తొందర ఎందుకు' అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ 2014-18 మ్యానిఫెస్టో, కాంగ్రెస్ 2023 మ్యానిఫెస్టోపై చర్చకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. 'మీ పదేళ్ల పాలన, మా రెండున్నరేళ్ల పాలనపై దమ్ముంటే చర్చకు రండి' అంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్ చేశారు.

## రాజీనామా కోరలేదు.. అధిష్ఠానం నిర్ణయం కోసం వేచి చూస్తున్నా: కొండా సురేఖ

హైదరాబాద్,

కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పిలుపురావడంతో ఢిల్లీకి వెళ్లిన మంత్రి కొండా సురేఖ.. పలువురు పార్టీ పెద్దలతో భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా ఈరోజు(బుధవారం) ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో మంత్రి సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సురేఖ మాట్లాడుతూ.. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశానని.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఇంకా మాట్లాడలేదని అన్నారు. అధిష్ఠానం ఏం చేస్తుందో వేచిచూస్తున్నట్లు తెలిపారు. రాజీనామా చేయాలని తనను కోరలేదని చెప్పారు.బీసీ అయిన తనకు ఒక న్యాయం.. ఇతర సామాజికవర్గాలకు మరో న్యాయం పాటిస్తారా అని కొండా సురేఖ ప్రశ్నించారు. కేబినెట్‌లో ఉన్న ఇతర సామాజికవర్గాల నేతలపై పెద్దఎత్తున అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. వాటన్నింటికీ ఏం సమాధానం చెబుతారని.. ఎలాంటి చర్యలు తీసుకుంటారని అడిగారు. అన్ని అంశాలపై ఇప్పటికే ఖర్గే, రాహుల్, ప్రియాంక సహా అధిష్ఠాన పెద్దలందరికీ రాతపూర్వకంగా తెలియజేసినట్లు చెప్పారు. సీఎం రేవంత్‌పై అధిష్ఠానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పదేళ్లు తానే సీఎం అని రేవంత్ ఎలా చెబుతారని ప్రశ్నించారు. అన్ని విషయాలనూ పరిగణనలోకి తీసుకోవాలని ఖర్గేకు చెప్పినట్లు మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## 22ఏ భూములపై అసెంబ్లీలో ఏం మాట్లాడతారో రండి..

### బీఆర్ఎస్‌కి పొంగులేటి సవాల్

హైదరాబాద్,

22ఏ భూములపై అసెంబ్లీలో చర్చిద్దామని.. బీఆర్ఎస్ నేతలు సభలో ఏం మాట్లాడతారో మాట్లాడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవాల్ చేశారు. 22ూ భూములను అడ్డుపెట్టుకుని దందాలు చేస్తామంటే కుదరదని హెచ్చరించారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ప్రతిపక్ష పాత్రను విస్మరించాయని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వెయ్యి రోజులు పూర్తి చేసుకుందని తెలిపారు. కేసీఆర్ హయాంలో రూ.8.21 లక్షల కోట్ల అప్పులు చేశారని ధ్వజమెత్తారు. ఈరోజు (బుధవారం) హైదరాబాద్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిట్‌చాట్ చేశారు.

# ఇన్వెస్ట్ తెలంగాణలో రక్షణ ఎక్స్‌పో ప్రారంభించండి

## కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం రేవంత్ వినతి



న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు హాజరుకావాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా ఈ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో భాగంగా నిర్వహించే రక్షణ ఎక్స్‌పో - 2026ను ప్రారంభించాలని రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం రక్షణ శాఖ మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వీరు చర్చించారు. రక్షణ ఎక్స్‌పోలో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక సదస్సుతో పాటు ప్రతిష్ఠాత్మక ఎయిర్ షో, పారిశ్రామిక ప్రదర్శన, భూ రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించ నున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ు÷శిశవ్యాప్తంగా రక్షణ రంగంలోని పరిశ్రమలు, స్టార్టప్‌లు, యువ శాస్త్రవేత్తలు పాల్గొనే రక్షణ ఎక్స్‌పోకు హాజరై మార్గనిర్దేశర చేస్తే, వారికి



ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని రాజ్‌నాథ్‌సింగ్‌తో సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించే రక్షణ ఎక్స్‌పో - 2026కు స్వాగతం పలికేందుకు తమ ప్రభుత్వం ఎదురుచూస్తోందని అన్నారు. రక్షణ ఎక్స్‌పో-2026ను అంతర్జాతీయ ప్రమాణాలతో విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ సీఎం విజ్ఞప్తి చేశారు. ఎయిర్‌షో నిర్వహణకు అవసరమైన గగనతల అనుమతులు ఇవ్వడంతో పాటు భారత వైమానిక దళానికి చెందిన విమానాలు, సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలు ఈ ప్రదర్శనలో పాల్గొనేలా సహకరించాలని ఆయనను కోరారు. స్టాటిక్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రదర్శనకు కూడా సహకరించాలన్నారు. భూ, నౌకా, వైమానిక దళాలకు చెందిన అత్యాధునిక రక్షణ వ్యవస్థలను ప్రదర్శనలో ఏర్పాటు చేయాలని, త్రివిధ దళాల ఉన్నతాధికారులు, ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్ కోరారు. హెచ్‌ఏఎల్, బీఈఎల్, బీడీఎల్, ఎండీఎల్ తదితర రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు, డీఆర్‌డీవో ప్రయోగశాలలు రక్షణ ఎక్స్‌పోలో విస్తృతంగా పాల్గొని స్వదేశీ రక్షణ సాంకేతికతను ప్రదర్శించాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. విదేశీ రక్షణ శాఖ ప్రతినిధులు, ద్వైపాక్షిక రక్షణ ప్రతినిధి బృందాలు, అంతర్జాతీయ రక్షణ సంస్థల ప్రముఖులతో సమావేశాలు నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 750 ఎకరాలు భూసేకరణ చేపట్టిందని రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. రక్షణ శాఖ మొత్తం1,500 ఎకరాలు కోరిందని.. మరో 750 ఎకరాలు సేకరించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో డీఆర్‌డీఎల్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు 416.18 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఇప్పటికే టీజీఐఐసీ అంగీకరించిందని రక్షణ శాఖ మంత్రికి రేవంత్ రెడ్డి వివరించారు. ఎకరానికి కాకుండా మొత్తం భూమికి సంవత్సరానికి కేవలం రూ.1 నామమాత్రపు లీజు అద్దెతో 33 సంవత్సరాలకు ఈ భూమిని కేటాయించనున్నట్లు వివరించారు. అవసరమైతే దానిని మరో రెండుసార్లు లీజు పొడిగించుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ సమావేశంలో మంత్రి జి. వివేక్ వెంకటస్వామి, ఎంపీలు ఎం. అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

ఎటు చూసినా విధ్వంసం, వికృతం

జలద్రోహం చేస్తున్న జలగల పాలన

అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో

భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమిషన్లు

వెయ్యిరోజుల్లో 4.50లక్షల కోట్ల అప్పులు

రుణమాఫీ, పెన్షన్లు, ఉద్యోగాలు అన్నీ మోసపూరిత హామీలే

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యిరోజుల పాలనపై బిఆర్‌ఎస్ ఛార్జ్‌షీట్

సిఎం రేవంత్ పాలనపై నిప్పులు కక్కిన కెటిఆర్

హైదరాబాద్

:కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. బుధవారం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి 1000 రోజుల దగా పాలనపై హరీశ్ రావుతో కలిసి తెలంగాణ భవన్‌లో షార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఎటు చూసినా విధ్వంసం, వికృతం. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన కాదు.. ఇది పీడన. జలద్రోహం చేస్తున్న జలగల పాలన. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో. పేదల భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమిషన్లు తీసుకుంటున్నారు. అభివృద్ధి పనులు చేయకున్నా.. రాష్ట్ర ప్రభుత్వం 4.50లక్షల కోట్ల అప్పులు చేసింది. కాంగ్రెస్ అసమర్థత ప్రొ మ్యాక్స్, అవినీతి అల్ట్రామ్యాక్స్, అరాచకం ఐమ్యాక్స్ అంటూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారుచేసింది. రూ.50వేల కోట్లు రుణమాఫీ చేస్తామని.. రూ.20వేల కోట్లు చేశారు. రుణమాఫీ చేస్తామని.. సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టారు. మాఫీ చేయకుండానే.. 70శాతం మంది రైతులకు కుచ్చుటోపీ పెట్టారు. తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా కేసీఆర్ మారిస్తే.. కాంగ్రెస్ నాశనం చేసింది. రాష్ట్రంలో దరిద్రం దండయాత్ర మొదలుపెట్టి వెయ్యి రోజులు అయింది. రాష్ట్ర సంపదను కొల్లగొట్టే విషయంలో సీఎం, మంత్రులు కొట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో దిల్లీకి మూటలు.. పదవుల కోసం కీచులాటలు తప్ప ఏం లేదు. రైతుబంధు బంద్ అయ్యింది.. రాహుల్ బంధు మొదలైంది.









గోదావరి, కృష్ణా జలాల వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరిగితే మిమ్మల్ని వదిలిపెట్టం. కాళేశ్వరం మీద కక్షకట్టి.. రైతులను శిక్షిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలు, మెస్సీ కోసం నిధులు భారీగా ఖర్చు చేస్తారు. కానీ, రైతులకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రం డబ్బులు ఖర్చు పెట్టరు. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జాబ్ క్యాలెండర్ పేరిట.. జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారు. దిల్లీలో రాహుల్ జెన్ జీని వెంటపెట్టుకొని.. ప్రజాస్వామ్యమని కొటేషన్లు చెబుతున్నారు. తెలంగాణలో మాత్రం నిరుద్యోగులపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు. ఎంగిలి విస్తరాకుల దగ్గర కుక్కలు కొట్టుకున్నట్లు.. రాష్ట్ర సంపాదన కోసం మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకున్నారు. ప్రజా పాలన కాదు వెయ్యి రోజుల శని పాలన అన్నారు. వెయ్యి రోజులుగా ప్రజలకు నరకం చూపిస్తున్నారు. ఆర్థిక, సామాజిక విధ్వంసం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్వచించరు. జల ద్రోహం చేస్తున్న జలగల పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు చంచాగిరి చేస్తూ గురువుగారికి దక్షిణగా కృష్ణా, గోదావరి నీళ్లు ఇస్తున్నాడు. అందాల పోటీలకు పెట్టిన ఖర్చులో పదో వంతు ఖర్చు చేస్తే కాఫర్ డ్యాం కట్టి నీళ్లు ఇయ్యొచ్చని ఇంజిర్లు చెప్పారు. వారికి బెల్టు ట్రీట్‌మెంట్ ఉంటుందని భయపెట్టారన్నారు. ఎస్ఎల్‌బీసీ కుప్పకూల్చినా, చెక్కు డ్యాంలు కూలినా బీజేపీ, ఎన్‌డీఎస్ఏ నోరు తెరువదు. జీఆర్ఎంబీలో తెలంగాణ ప్రాజెక్టులు రద్దు చేయాలని ఎజెండా పెడితే పారిపోతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు మోచేయి నీళ్లు తాగే అధికారి ఆదిత్య నాద్ దాస్ ను సలహాదా రుగా పెడితే తెలంగాణకు నీళ్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూములను కొల్లగొడుతున్నారు. రూ.50 వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని రూ.20 కోట్లతో ముగించారని మండిపడ్డారు. నీళ్లు అడిగితే కోసి రక్తం చల్లమన్నారు. యూరియా అడిగిన రైతులపై లాఠీ చార్జి చేశారు. కాళేశ్వరంపై కక్ష రైతన్నకు శిక్ష, మోటర్లుకు మీటర్లు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు బందు అయింది. రాహుల్ బంధ్ చాలయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగున్నర కోట్ల అప్పు చేశారు. రియల్ ఎస్టేట్ కుప్ప కూలింది. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పుడున్నది అచ్చ కాంగ్రెస్ కాదు, పచ్చ కాంగ్రెస్ కాదు, లుచ్చ కాంగ్రెస్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో అసలైన కాంగ్రెస్ లేదని తెలంగాణ సమాజాం అనుకుంటుందన్నారు. మొదటి నుంచి వారికి కాకుండా మధ్యలో వచ్చిన వారికి అందలం ఎక్కించార న్నారు. పార్టీ కోసం పని చేసిన వారిని విస్మరించారన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్శించారు.



# సైబర్ మోసాలపై విద్యార్థులకు ఎస్పీ జానకి హెచ్చరిక

### అప్రమత్తతతోనే డిజిటల్ మోసాలకు అడ్డుకట్ట

### వినాయక మండపాల్లో సైబర్ అవగాహన పోస్టర్లు ఏర్పాటు చేయాలని ఆదేశం

మహబూబ్ నగర్ .జడ్చర్ల: సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డి.జానకి సూచించారు. డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ కొనుగోళ్లు, పెట్టుబడులు, సామాజిక మాధ్యమాల వినియోగంలో జాగ్రత్తలు పాటిస్తే సైబర్ మోసాలను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు.

సైబర్ జాగృక్త దివాస్ సందర్భంగా బుధవారం జడ్చర్ల పట్టణంలోని డాక్టర్ బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సైబర్ అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. సుమారు 400 మంది విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు.

తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ఆదేశాల మేరకు, తెలంగాణ సైబర్ భద్రతా విభాగం డైరెక్టర్ శిఖా గోయల్ మార్గదర్శకత్వంలో జిల్లావ్యాప్తంగా సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

**పిన్, ఓటీపీ వివరాలు ఎవరికీ చెప్పొద్దు**

డిజిటల్ చెల్లింపుల సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. యూపీఐ పిన్, ఓటీపీ, ఏటీఎం కార్డు వివరాలు, సీవీవీ నంబర్, బ్యాంకు ఖాతా వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు తెలియజేయరాదన్నారు. అపరిచితులు పంపే లింకులు, క్యూఆర్ కోడ్‌లు, అనుమానాస్పద యాప్‌లను ఉపయోగించకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.

**తక్కువ ధరల ఆఫర్లతో మోసాలు**

ఆన్‌లైన్‌లో వస్తువులు కొనుగోలు చేసే సమయంలో నకిలీ




వెబ్‌సైట్లు, ఆకర్షణీయమైన ఆఫర్ల పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని వెబ్‌సైట్లు లేదా వ్యక్తులకు ముందస్తుగా నగదు చెల్లించే ముందు వారి విశ్వసనీయతను పరిశీలించాలని విద్యార్థులకు సూచించారు.

**అధిక లాభాల ఆశతో పెట్టుబడులు వద్దు**

ఆన్‌లైన్ పెట్టుబడులు, వ్యాపార లావాదేవీలు, తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయంటూ సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని ఎస్పీ హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే అనుమానాస్పద పెట్టుబడి గ్రూపులు, యాప్‌లు, లింకులను నమ్మి నగదు పెట్టుబడి పెట్టవద్దన్నారు. పెట్టుబడి పెట్టే ముందు సంబంధిత సంస్థ విశ్వసనీయతను పూర్తిగా పరిశీలించాలని సూచించారు.

**వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దు**

విద్యార్థులు సామాజిక మాధ్యమాలను వినియోగించే సమయంలో వ్యక్తిగత వివరాలు, ఫోన్ నంబర్లు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు సమాచారం, వ్యక్తిగత చిత్రాలు, తమ ఉన్న ప్రదేశానికి సంబంధించిన వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని ఎస్పీ సూచించారు. తెలియని వ్యక్తుల స్నేహ అభ్యర్థనలు, సందేశాలు, లింకులను అంగీకరించకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగిస్తూ ఖాతాల భద్రతా ఏర్పాట్లను సక్రమంగా నిర్వహించుకోవాలని సూచించారు.

**మోసం జరిగితే వెంటనే 1930కు ఫిర్యాదు**

సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ నేర సహాయ కేంద్రంకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. మోసం జరిగిన వెంటనే స్పందిస్తే నగదు తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. సైబర్ నేరాలపై ఫిర్యాదులను జాతీయ సైబర్ నేరాల నివేదన వేదికలో కూడా నమోదు చేయవచ్చని పేర్కొన్నారు.

**వినాయక మండపాల్లో సైబర్ సందేశం**

అనంతరం తెలంగాణ సైబర్ భద్రతా విభాగం విడుదల చేసిన సైబర్ నేరాల అవగాహనకు సంబంధించిన ప్రత్యేక వినాయక పోస్టర్లను జిల్లా ఎస్పీ ప్రదర్శించారు. రాబోయే వినాయక చవితి సందర్భంగా జిల్లాలోని ప్రతి వినాయక మండపం వద్ద ఈ పోస్టర్లను ఏర్పాటు చేసి ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

వినాయక మండపాలకు వచ్చే భక్తులు, ప్రజలు ఈ పోస్టర్ల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ మోసాల గురించి తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి వినాయక మండపం ప్రజలకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించే వేదికగా మారాలని ఎస్పీ సూచించారు.

సైబర్ నేరాల నివారణలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని, తాము అప్రమత్తంగా ఉండటంతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా అవగాహన కల్పించాలని ఎస్పీ డి.జానకి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరికుమార్, జడ్చర్ల ఇన్‌స్పెక్టర్ కమలాకర్, కళాశాల ప్రిన్సిపల్ సుకన్య, ఉప ప్రిన్సిపాళ్లు నర్మద, శ్రీనివాసులు, సైబర్ క్రైమ్ ఎస్ఐ శ్రావణ్ కుమార్, డీ4సీ సిబ్బంది, సైబర్ వారియర్లు పాల్గొన్నారు.

# మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ గద్దెనెక్కింది

### - గ్రంథాలయ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్

**మేడ్చల్, సెప్టెంబర్ 2 (అక్షరకలం):**

ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో రాష్ట్రానికి ఏం చేశారని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ డివిజన్ లోని మేడ్చల్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన




కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలతో ఉన్న 100 మీటర్ల ఫ్లెక్సీ తో ర్యాలీ చేపట్టారు. అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు అందజేస్తూ, కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలపై వివరించారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని ప్రజలకు అందేలా చూడాలని, లేదంటే ప్రజలే వారికి సరైన బుద్ధి చెప్తారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు విష్ణు చారి, మల్లికార్జున్ స్వామి, సందీప్ గౌడ్, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**420 హామీల అమలుకు డిమాండ్ చేయాలి**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేయాలని మేడ్చల్ మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఆకిటి నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పూడూరు-కిష్టాపూర్ డివిజన్ లోని జయశంకర్ సార్ కమాన్ నుండి కెఎల్ఆర్ వెంచర్ లోని శివాజీ విగ్రహం వరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో ఉన్న 100 మీటర్ల ఫ్లెక్సీ తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్, పూడూరు మాజీ సర్పంచ్ బాబు యాదవ్, పాల్గొన్నారు.




# మహానేతకు ఘన నివాళులు

### మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలే స్ఫూర్తి

### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్



**అక్షర కలం సిద్ధిపేట సెప్టెంబర్ 02:**

మహానేత, మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలే తమకు స్ఫూర్తి అని ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ అన్నారు. వైస్ రాజశేఖర్ రెడ్డివర్ధంతి సందర్భంగా నంగునూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం సాదుల పవన్ కుమార్ ఎండీ. ఇమ్రాన్ మాట్లాడుతూ వైఎస్సార్ గొప్ప ప్రజా నాయకుడని అన్నారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. రైతుల సంక్షేమానికి వైఎస్సార్ పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ఆరోగ్యం, విద్య రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు చేపట్టిన పాదయాత్ర చారిత్రాత్మకమని పేర్కొన్నారు.ప్రజలతో మమేకమై వారి కష్టాలను తెలుసుకున్న నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన భౌతికంగా లేకపోయినా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని సాదుల పవన్ కుమార్ ఎండీ ఇమ్రాన్ అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గుట్టం రంగారెడ్డి, గట్లమల్యాల మాజీ సర్పంచ్ కర్ణకంటి రవీంద్ర. పాక్స్ డైరెక్టర్ కరెడ్ల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సామ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, బొల్లు సంజీవ్ యాదవ్, బడే అశోక్, నవీన్, సోప్పరి రాజ్ కిరణ్, శంకరయ్య, సదానందం, మహేష్, శేఖర్, భాను, రాజు, శివ,బాబు పాలపు కనకయ్య గౌడ్, అభినయ్ కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# రూ.7.50 లక్షల నిధులతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**మేడ్చల్, సెప్టెంబర్ 2 (అక్షరకలం):**

ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు కాసింబాయి తండాలో రూ.7.50 లక్షల నిధులతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు బుధవారం 2వ వార్డు కౌన్సిలర్ శారద రాజు నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టినట్లు చెప్పారు. వార్డు పరిధిలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శివాని ఆర్ట్స్ అసోసియేషన్ సంస్థ నూతన కళాకారులను ప్రోత్సహించడం శుభ పరిణామం : జనగామ గౌతమ్ మోడల్ స్కూల్ డైరెక్టర్ మోతే సురేందర్ రెడ్డి :

**హైదరాబాద్ కరస్పాండెంట్, ( అక్షర కలం: సెప్టెంబర్ 2 ):**

శివాని ఆర్ట్స్ అసోసియేషన్ హైదరాబాద్ సంస్థ అధినేత, వ్యవస్థాపక అధ్యక్షులు బాపనపల్లి పరమేశ్వర్ ఆధ్వర్యంలో నూతన కళాకారులను రంగస్థలానికి పరిచయం చేయడం శుభ పరిణామం అని జనగామ గౌతమ్ మోడల్ స్కూల్ డైరెక్టర్ మోతే సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవలే హైదరాబాద్ త్యాగరాయ గాన సభ మెయిన్ హాల్లో నిర్వహించిన పద్య నాటకోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా వైపు ఆకర్షితులైన నేటి యువతను రంగస్థల నాటకాల వైపు దృష్టి సారించడానికి శివాని ఆర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బాపనపల్లి పరమేశ్వర్ అభినందనీయుడు అన్నారు. తమ గౌతమ్ మోడల్ స్కూల్ జనగామ కు చెందిన అనేకమంది బాలబాలికలకు ఈ వేదిక



ద్వారా "బాల రామాయణం" బాల భారతం లాంటి నాటక ప్రదర్శనలకు అవకాశం ఇచ్చినందుకు పరమేశ్వర్ కు సభాముఖంగా అభినందించారు. అంతకుముందు పద్య నాటకాల్లో భాగంగా "ద్వారక ఘట్టం" ప్రదర్శనలో పెద్ద వెంకటయ్య బంగారు, అర్జునుడిగా శ్రీధర్ రెడ్డి, దుర్యోధనుడుగా వేద వ్యాస్ వెంకటేష్ పాతిరోచితంగా నటించి ప్రేక్షకుల మెప్పును పొందారు. అదేవిధంగా సత్య హరిశ్చంద్రియం స్మశాన ఘట్టంలో హరిచంద్రుడిగా అప్పయ్య శాస్త్రి, చంద్రమతి పాత్రలో లలిత గార్లు అద్భుతంగా నటించి ప్రేక్షకుల మన్ననలను పొందారు. అనంతరం పద్య నాటకాల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ప్రతి ఒక్కరికి ముఖ్య అతిథులు మోతే సురేందర్ రెడ్డి మరియు విశిష్ట అతిథి కళాపోషకులు ఇంద్రసేనా యాదవ్ లు కళాకారులకు శివాని ప్రతిభా పురస్కారాలు సభాముఖంగా అందజేసి అభినందించారు. బాల





రామాయణం, బాల భారతం నాటకాలు ప్రదర్శించిన గౌతమ్ మోడల్ స్కూల్ జనగామ బాలబాలికలకు శివాని ఆర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బాపనపల్లి పరమేశ్వర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ పద్య నాటక ప్రదర్శనకు సంగీతాన్ని రమణ, క్లారినెట్ సహకారం రంగారావు లు అందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పొన్నం శ్రీనివాస్, వంశీకృష్ణ( బిజెపి), మన్నే సర్వేశ్వరరావు, సంస్థ ఉపాధ్యక్షులు ఎం. ప్రభు దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 17లక్షల నిధులతో 7వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**మేడ్చల్, సెప్టెంబర్ 2 (అక్షరకలం)**

వార్డు ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నిత్యం పనిచేస్తానని ఎల్లంపేట మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ బందెల కుమార్ అన్నారు. 7వ వార్డు రావల్ కోల్ గ్రామంలో రూ.17 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల నిర్మాణ పనులకు బుధవారం చైర్ పర్సన్ లావుడియా శ్రీదేవితో కలిసి కౌన్సిలర్ బందుల కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ శ్రీదేవి మాట్లాడుతూ.. ఎల్లంపేట్ మున్సిపాలిటీని క్రమక్రమంగా అభివృద్ధి చేసేందుకు పనిచేస్తామని చెప్పారు. మున్సిపాలిటీలోని ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు నిత్యం పాటుపడతామని అన్నారు. కౌన్సిలర్ కుమార్ మాట్లాడుతూ.. 7వ వార్డు అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని, వార్డు పరిధిలో ఎలాంటి సమస్యలు తలెత్తినా తన దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కారానికి త్వరితగతిన కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో



వైస్ చైర్పర్సన్ మేకల రజిత దేవేందర్ రెడ్డి, కౌన్సిలర్లు శారద రాజు నాయక్, వాచ్పల్లి అర్చన శ్రీనివాస్, నీరుగంటి శ్రీలత రమేష్ యాదవ్ సద్ది సురేష్ రెడ్డి, చిన్నోళ్ల భాస్కర్, నాయకులు యునీస్ పాషా, హరత్ రెడ్డి, సత్య నారాయణ రెడ్డి, షేక్ అర్షత్, నాగని బాబు, వార్డు అధికారి అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కళాకారులను తయారు చేయడమే శ్రీ రామకృష్ణ నాట్యమండలి సేవా సంస్థ ముఖ్య ఉద్దేశ్యం:

### సీనియర్ రంగస్థలం నటుడు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జొన్నలగడ్డ జగన్మోహన్ రావు :

**హైదరాబాద్ కరస్పాండెంట్,**

( అక్షర కలం: సెప్టెంబర్ 2 ): సమాజాంలోని నూతన యువ కళాకారులను రంగస్థలానికి పరిచయం చేయడానికే శ్రీ రామకృష్ణ నాట్యమండలి సేవా సంస్థను ఏర్పాటు చేశామని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జొన్నలగడ్డ జగన్మోహన్ రావు పేర్కొన్నారు. కూకట్పల్లి నిజాంపేట్ ప్రాంతంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రతి మంగళవారం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం నాడు శ్రీ రామకృష్ణ నాట్యమండలి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏకపాత్రాభినయ కార్యక్రమాలు నిర్వహించారు. జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో సీనియర్ నటులు ఇవుటూరి ప్రసాద్ బాబు మంగళగిరి గారిచే చాణిక్యుడు, ప్రముఖ ఆహార్య శిల్పి, నటులు బి వెంకటస్వామి గారిచే రావణబ్రహ్మ, అదేవిధంగా డాక్టర్ జొన్నలగడ్డ జగన్మోహన్ రావు గారిచే సక్కుబాయి నాటకం నుండి కాశీపతి ఏకపాత్రలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ నాట్యమండలి సేవా సంస్థ అధినేత మీడియాతో మాట్లాడుతూ, రంగస్థల నాటకాల సంస్కృతిని నిరంతరం కాపాడడానికి యువ కళాకారులను ఈ సంస్థ ద్వారా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ నటులు, కవులు డాక్టర్ అక్కిరాజు సుందర రామకృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమాల అనంతరం ముఖ్య అతిథి డాక్టర్ అక్కిరాజు కళాకారులకు ఆశీస్సులు అభినందనలు తెలియజేశారు. ఇదే క్రమంలో ఆలయ కమిటీ తరపున శ్రీ రెడ్డి గారు, శర్మ గారు, కాంతారావు గారు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ రాము స్వామి గారు, రామకృష్ణ నాట్యమండలి అధినేత జొన్నలగడ్డ జగన్మోహన్ రావు లు కలిసి కళాకారులకు సత్కారం చేసి జ్ఞాపికలను అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రంగస్థల, టి. వి నటులు అరికట్ల వెంకటేష్, పుచ్చ సాంబశివారెడ్డి, సంగీత గురువులు పువ్వుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# మరోమారు సిజెపి ఆందోళన !

కాక్రోచ్ జనతా పార్టీ మరో ఆందోళనకు సిద్దమవుతోంది. కేంద్రం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీజేపీ సెప్టెంబర్ 5న ఈ మార్చ్ చేపడుతోంది. గతంలో ఢిల్లీలో జరిగిన ఆందోళన సందర్భంగా కేసుల ఎత్తివేత, విద్యార్థులకు పరిహారం వంటి హామీలను కేంద్రం ప్రకటించింది. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. అయితే హామీలు అమలు చేయాలని గతకొంత కాలంగా సిజెపి డిమాండ్ చేస్తూనే ఉంది. సెప్టెంబర్ 5న ఢిల్లీలో నిర్వహించనున్న నిరసన మార్చ్‌ను అడ్డుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు ఈ మార్చ్ నిర్వహించనున్నట్లు సీజేపీ ప్రకటించింది. ప్రస్తుతం ఈ అంశంలో న్యాయపరంగా జోక్యం చేసుకోవాల్సి నంత అత్యవసర పరిస్థితి లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే నిరసన సందర్భంగా ప్రతి ఒక్కరూ శాంతియుతంగా వ్యవహరిస్తారని ఆశిస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఈ క్రమంలో మరోమారు ఆందోళన చేస్తే ఢిల్లీలో ఉద్రిక్తతలు నెలకొంటాయని, మార్చ్‌కు అనుమతి నిరాకరించాలని రిటైర్డ్ పోలీస్ అధికారి సుప్రీంను ఆశ్రయించారు. సెప్టెంబర్ 5న జరగనున్న నిరసన మార్చ్ శాంతిభద్రతలు, విధానపరమైన అంశాలతో ముడిపడి ఉందని సీజేఐ సూర్యకాంత్ తెలిపారు. వీటిని సంబంధిత శాంతిభద్రతల సంస్థలు, ఇతర భాగస్వాములు పరిష్కరించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం కోర్టు జోక్యం చేసుకోవాల్సిన బలమైన కారణాలు కనిపించడం లేదని స్పష్టం చేశారు.

రిటైర్డ్ ఢిల్లీ పోలీస్ అధికారి రాజేంద్ర సింగ్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. జూలై 20న జంతర్ మంతర్ దగ్గర జరిగిన సీజేపీ నిరసన సందర్భంగా గాయపడిన పోలీసు సిబ్బందికి పరిహారం చెల్లించాలని, ప్రభుత్వ ఆస్తులకు జరిగిన నష్టాన్ని బాధ్యుల నుంచి వసూలు చేయాలని పిటిషన్‌లో కోరారు. పార్లమెంట్, ఇతర కీలక ప్రభుత్వ సంస్థలకు సమీపంలో నిర్వహించే నిరసనలకు సంబంధించి ప్రత్యేక మార్గదర్శకాలను రూపొందించాలని పిటిషనర్ కోరారు. నిరసనలు నిర్వహించకూడని ప్రాంతాలు లేదా రక్షిత ప్రాంతాలను సహేతుకమైన పరిధిలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది ఈ అంశానికి సంబంధించిన అనేక విషయాలను ఇంకా పరిశీలించాల్సి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే ప్రతి అంశాన్ని సుప్రీంకోర్టు పరిశీలించలేదని సీజేఐ స్పష్టం చేశారు. ముందుగానే దీనిపై ఎలాంటి నిర్ణయాలు ప్రకటించ లేమని సుప్రీం స్పష్టం చేసింది. అలాగే నిరసనలకు సంబంధించిన అంశాలను పరిశీలించేందుకు సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన హై పవర్డ్ కమిటీని ఆశ్రయించాలని సీజేఐ సూచించారు. అన్ని అంశాలను మేము పరిశీలించలేం. ప్రతి విషయంపైనా వ్యాఖ్యానించం. మేము ఏర్పాటు చేసిన హై పవర్డ్ కమిటీని ఆశ్రయిం చండని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఒక్కో అంశాన్ని కమిటీ పరిశీలించి తమ అభిప్రాయాలను కోర్టుకు సమర్పిస్తుందని తెలిపారు. ఈ కమిటీని సీజేఐ 'తటస్థ అంపైర్'గా అభివర్ణించారు. నిరసనలకు సంబంధిం చిన విస్తృత విధానపరమైన, శాంతిభద్రతల అంశాలపై సంబంధిత వర్గాలు చర్చించు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 5న ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు సీజేపీ తాజా నిరసన మార్చ్ నిర్వహించనున్నట్లు కోర్టుకు తెలియజేశారు. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో ఢిల్లీలో బ్రిక్స్ సదస్సు జరగనున్న విషయాన్ని పిటిషనర్ సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విదేశీ ప్రముఖులు ఢిల్లీకి రానున్న నేపథ్యంలో భద్రతా పరమైన ఆందోళనలు ఉన్నాయని, అందువల్ల నిరసన మార్చ్‌ను బ్రిక్స్ సదస్సు పూర్తయ్యే వరకు వాయిదా వేయాలని ఆయన వాదించారు. అయితే సీజేఐ స్పందిస్తూ.. 'ఇవి శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలు. నిర్ణయం శాంతిభద్రతల సంస్థలే తీసుకోవాలి. ప్రతి ఒక్కరూ శాంతియుతంగా వ్యవహరిస్తారని మేము విశ్వసిస్తున్నాం, ఆశిస్తున్నాం. ప్రస్తుతానికి మేము జోక్యం చేసుకోవడానికి బలమైన కారణాలు కనిపించడం లేదని పేర్కొన్నారు. ఒకవేళ నిరసన సందర్భంగా ఏదైనా అవాంఛనీయ లేదా ఆందోళనకర ఘటన చోటుచేసుకుంటే.. పిటిషనర్ కొత్తగా దరఖాస్తు చేసుకుని కోర్టును ఆశ్రయించవచ్చని సీజేఐ తెలిపారు. ఈ కేసును నిరసనలు, వాటికి సంబంధించిన ఇతర అంశాలపై ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న పిటిషన్లతో కలిపి తదుపరి విచారణకు తీసుకోవాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. మొత్తంగా ఇప్పుడు సెప్టెంబర్ 5 మరోమారు చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీలో ర్యాలీతో నిజంగానే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందా అన్నదే ప్రశ్న. ఎందుకంటే గత ఆందోళనలో అసాంఘిక శక్తులు చేరాయి. ఖలిస్తాన్, ఇస్లామిక్ ఉగ్రవాదులు చేరారన్న సమాచారం ఇంటిలిజెన్స్ వద్ద ఉంది. ఈ క్రమంలో ఢిల్లీ పోలీసులు తీసుకునే నిర్ణయం కీలకం కానుంది.



# కాంగ్రెస్ 1000 రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

## 420 హామీల అమలుకు ప్రజల పక్షాన పోరాటం.. గద్వాలలో భారీ ర్యాలీ, నిరసన

గద్వాల్ అక్షర కలం ప్రతినిధి

గద్వాల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గద్వాల నియోజకవర్గ కేంద్రంలో భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు.

ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గళమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలు, ప్రజలకు చేసిన వాగ్దానాలను గుర్తు చేస్తూ వాటి అమలులో జరుగుతున్న జాప్యాన్ని ప్రజలకు వివరించారు.

420 హామీలతో 420 అడుగుల భారీ ఫ్లెక్సీ

ఈ నిరసన కార్యక్రమంలో 420 హామీలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన 420 అడుగుల భారీ ఫ్లెక్సీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఫ్లెక్సీపై ప్రదర్శిస్తూ, వాటిని అమలు చేయాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశారు.

భారీ ఫ్లెక్సీతో నిర్వహించిన ర్యాలీ ప్రజల దృష్టిని ఆకర్షించింది.

హామీల అమలు కోసం ప్రజల తరఫున బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కేవలం ప్రచారానికే పరిమితం చేయకుండా కార్యరూపంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజల



సమస్యలను పట్టించుకోకుండా హామీల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు, నిరుద్యోగులు, పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేయడం మాత్రమే కాకుండా, వాటి అమలు కోసం ప్రజలతో కలిసి దశలవారీగా ఉద్యమాలు చేపడతామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం ప్రతిపక్ష పార్టీగా తమ బాధ్యత అని, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు.

గద్వాలలో బీఆర్ఎస్ శ్రేణుల నినాదాలు

గద్వాల నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హామీల అమలుపై తమ నిరసనను వ్యక్తం చేశారు. ర్యాలీ అనంతరం నిరసన కార్యక్రమం నిర్వహించి ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

"1000 రోజుల పాలన.. ప్రజలకు ఏమిచ్చారు?", "420 హామీలను అమలు చేయాలి", "ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి" అంటూ బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బాసు హనుమంతు, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, ఆంజనేయులు గౌడ్, బాసు శ్యామల, కౌన్సిలర్ టీఎన్ఆర్ జగదీష్, కిరణ్, నరసింహ, మౌనేష్ యాదవ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ, నిరసన కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై మరోసారి ప్రజల్లో చర్చకు తెరలేపామని నాయకులు పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు.

## సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు దుర్వినియోగం పై అవగాహన సదస్సు :

నారాయణపేట, సెప్టెంబర్, 02, (అక్షర కలం)

ధన్వాడ: ధన్వాడ మండలం గుణ్ముఖల గ్రామంలో ధన్వాడ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మత్తు పదార్థాల దుర్వినియోగం, సీసీ కెమెరాల ప్రాధాన్యత మరియు దొంగతనాల నివారణపై అవగాహన కార్యక్రమం జరిగింది.



ఎస్సై మహేశ్వరి సూచనలు:

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి; గుర్తు తెలియని వ్యక్తుల నుండి బ్యాంకు వివరాలు, ఏటీఎం/డెబిట్ కార్డు, ఓటీపీ, పాస్‌వర్డ్‌లు లేదా ఇతర వ్యక్తిగత సమాచారం ఎప్పుడూ వెల్లడించవద్దు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకండి; తెలియని యాప్‌లు డౌన్‌లోడ్ చేయవద్దు; ఆన్‌లైన్‌లో గుర్తు తెలియని వారికి డబ్బు పంపవద్దు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి; మత్తు దుర్వినియోగం వ్యక్తిగత, కుటుంబ, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని గుర్తుంచుకోండి. ఎలాంటి మత్తు విక్రయ దాడులు లేదా అక్రమ రవాణా సమాచారముంటే పోలీసులకు తెలియజేయండి.

సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో, నేరస్తులను గుర్తించడంలో ముఖ్యమైనవి. వ్యాపార సంస్థలు, ప్రధాన కూడళ్లు, కాలనీలు, గ్రామాల్లో అవసరమైన చోట్ల సీసీ కెమెరాలు కూడా అమర్చుకోవాలి; అవి నిరంతరం సక్రమంగా పనిచేసేలా రికార్డింగ్‌ను పరిక్షించండి. దొంగతనాల నివారణకు ఇంటికి తాళాలు పెట్టుకోవడం, బయటకు వెళ్తున్నప్పుడు పరిసరాలను పరిశీలించడం, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించడం మరియు విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవడం అవసరం. ఎస్సై మహేశ్వరి ప్రజల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, నేరాల నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## బీజేపీ మరికల్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా నరేష్ గౌడ్ నియామకం : మరికల్ మండల బిజెపి, నాయకుల శుభాకాంక్షలు తెలియజేశారు:

నారాయణపేట, సెప్టెంబర్, 02, (అక్షర కలం)



భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మరికల్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా నరేష్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన నియామకాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల నాయకులు ఆయనకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విషయమై మండలంలో రైతు సమస్యలపై నిరంతరం పోరాడుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ విషయమై కిసాన్ మోర్చా అధ్యక్షులు నరేష్ గౌడ్, మాట్లాడుతూ, తనపై పార్టీ శ్రేణులు నమ్మకం పెట్టిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

?ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్, భాస్కర్ రెడ్డి, రమేష్, సురేందర్, రాజేష్, మధు, అశోక్, జగదీష్, నాగేష్, గంగాధర్, రాజు, మహేష్, శివ, దేవేందర్ గౌడ్ తో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు.....

మౌనం పాటించిన కాంగ్రెస్ కార్యకర్తలు......

నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎస్. సూర్య మోహన్ రెడ్డి.....

నారాయణపేట, సెప్టెంబర్, 02, (అక్షర కలం)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి క్రి,,శేషులు వైయస్



రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎస్. సూర్య మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు కీర్తిశేషులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు,వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైయస్సార్ చేసిన ప్రజా సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందించడం జరిగిందన్నారు. నారాయణపేట జిల్లాలోని ధన్వాడ, మరికల్ రైతులకు సాగునీరు అందించేందుకు కోయిల్ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొచ్చి రైతులకు సాగునీరు అందించిన ఘనత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కిందన్నారు. వైయస్సార్ హయాంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, 108 వాహనాలు, పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం జరిగింది అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మరికల్ గ్రామ సర్పంచ్ చెన్నయ్య, ఉప సర్పంచ్ కటికే కాజా,మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి .హర్షవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నారాయణపేట ఉపాధ్యాయులు సూర్య మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్, ఆనంద్ కుమార్, రామన్ గౌడ్, బెలగొంది వీరన్న, మరికల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు హరీష్ కుమార్, మాజీ ఎంపిటిసి గోపాల్, రాకొండ గ్రామ మాజీ సర్పంచ్ నరహరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంట మీది రాఘవేంద్ర, కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ సభ్యులు జంగిడి శ్రీనివాసులు, టైసన్ రాఘవేంద్ర, బొంత మొగులయ్య, వి. నాగరాజు, కేడీఆర్ రాము, మంజూరు అహ్మద్, అల్లాబకష్, సద్దాం తదితర యువకులు పాల్గొన్నారు.

## గోటూరులో అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ :

నారాయణపేట, సెప్టెంబర్ 02 (అక్షర కలం):

ధన్వాడ మండల పరిధిలోని గోటూరు గ్రామంలో మంగళవారం ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నాగమణి చంద్రమౌళి అధ్యక్షత వహించి, కార్డులను అర్హులైన కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలందరికీ అందాలనే లక్ష్యంతోనే స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేస్తున్నట్లు తెలిపారు. రేషన్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ లావణ్య ఆసిరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శేఖర్ రెడ్డి, రేషన్ డీలర్ హన్మిరెడ్డి, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో 9 నుంచి ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు

జమ్మికుంట, సెప్టెంబర్ 2 ( అక్షర కలం ):

జమ్మికుంట ఎంఆర్‌సీలో ఎంఈఓ మంథని హేమలత ఆధ్వర్యంలో ఎస్‌జీఎఫ్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 9 నుంచి 11 వరకు జెడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో అండర్-14, అండర్-17 విభాగాల్లో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు మండల ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ప్రేమలత తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన వారు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని పేర్కొన్నారు. పాఠశాలలు ఈ నెల 8లోపు నమోదు చేసుకోవాలని సూచించారు. సమావేశానికి జమ్మికుంట మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన వ్యాయామ విద్య ఉపాధ్యాయులు వి.శ్రీలత ,జి రేణుక ,జి శ్రీను మరియు హఫ్సా గార్లు హాజరైనారు. పోటీలలో పాల్గొనే పాఠశాల లు సమాచారం కొరకు జమ్మికుంట మండల కన్వీనర్ ప్రేమలత 8099690998 సంప్రదించాలని కోరారు..



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# బాబర్ ఆజామ్ చెత్త రికార్డ్..



పాకిస్థాన్ టెస్ట్ కెప్టెన్ బాబర్ ఆజామ్ చెత్త రికార్డ్ నమోదు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో సుదీర్ఘ కాలం పాటు సెంచరీ చేయని బ్యాటర్‌గా అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. పాకిస్థాన్ బ్యాటింగ్ కింగ్‌గా గుర్తింపు పొందిన బాబర్ ఆజామ్.. సెంచరీల నిరీక్షణలో బౌలర్లతో పోటీపడుతున్నాడు. ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్‌లో బాబర్ ఆజామ్ దారుణంగా విఫలమైన సంగతి తెలిసిందే. 10 బంతుల్లో 8 పరుగులే చేసి జోష్ టంగ్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 110 పరుగులకే కుప్పకూలింది. బాబర్ ఆజామ్ 2023 నుంచి ఒక్క సెంచరీ చేయలేదు. ఈ మధ్య కాలంలో అతను 36 ఇన్నింగ్స్‌లు ఆడాడు. దాంతో 2023 నుంచి టెస్ట్‌ల్లో సెంచరీ చేయకుండా అత్యధిక ఇన్నింగ్స్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో బాబర్ ఆజామ్ బౌలర్లతో పోటీపడుతున్నాడు. ఈ జాబితాలో మిచెల్ స్టార్క్(50), పాట్ కమిన్స్(47), మహమ్మద్ సిరాజ్(44), నాథన్ లయన్(41) వంటి ప్రముఖ బౌలర్లు బాబర్ ఆజామ్ కంటే ముందున్నారు. ప్రభాత్ జయసూర్య, తైజూల్ ఇస్లామ్‌తో కలిసి బాబర్ ఆజామ్ ఈ జాబితాలో ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. స్పెషలిస్ట్ బ్యాటర్ అయిన బాబర్ ఆజామ్.. బౌలర్లతో పోటీపడటంపై అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. పాకిస్థాన్ బ్యాటింగ్ కింగ్ బౌలర్లతో పోటీపడుతున్నాడని ఎగతాళి చేస్తున్నారు. పాకిస్థాన్ ఇన్నింగ్స్ అజాన్ అవైస్(102 బంతుల్లో 7 ఫోర్లతో 46), సౌద్ షకీల్(16) మినహా అంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఓలీ రాబిన్సన్(4/11) నాలుగు వికెట్లు తీయగా.. జోఫ్రా ఆర్చర్(3/26) మూడు వికెట్లు పడగొట్టాడు. జోష్ టంగ్(2/27) రెండు వికెట్లు తీసాడు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 290 పరుగులకు ఆలౌటైంది. జోర్డాన్ కాక్స్(55), జేమీ స్మిత్(61) హాఫ్ సెంచరీతో రాణించగా.. గస్ అట్కిన్సన్(45), జోష్ టంగ్(30 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. పాకిస్థాన్ బౌలర్లలో మహమ్మద్ అబ్బాస్(4/73) నాలుగు వికెట్లు తీయగా.. మహమ్మద్ అలీ(3/86) మూడు వికెట్లు పడగొట్టాడు. ఖుర్రమ్ షెహ్‌జాద్, అలీ ఉస్మాన్ తలో వికెట్ తీసారు. 180 పరుగుల భారీ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్లకు 81 పరుగులు చేసింది. ప్రస్తుతం ఇంగ్లండ్ 261 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్‌లోనూ పాకిస్థాన్‌కు ఘోర పరాజయం తప్పేలా లేదు.

# జర్మనీని చిత్తు చేసిన టీమిండియా

బెల్జియం, నెదర్లాండ్స్ సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన 2026 ఎఫ్ఐహెచ్ మహిళల హాకీ వరల్డ్ కప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత మహిళల హాకీ జట్టుకు హాకీ ఇండియా 50 లక్షల రూపాయల భారీ నగదు పురస్కారాన్ని అనౌన్స్ చేసింది. ఆమ్‌స్టెల్‌వీన్ వేదికగా జరిగిన 5/6 క్లాసిఫికేషన్ మ్యాచ్‌లో ప్రపంచ నంబర్ 5 జట్టు జర్మనీని 3–1 తేడాతో ఓడించి భారత జట్టు ఐదో స్థానంలో నిలిచింది. 1974 లో జరిగిన ప్రారంభ ఎడిషన్‌లో నాల్గో స్థానం సాధించిన తర్వాత, గత 52 ఏళ్ల వరల్డ్ కప్ చరిత్రలో భారత మహిళల జట్టు నమోదు చేసిన అత్యుత్తమ ఫలితం ఇదే. టోర్నీ ఆద్యంతం కేవలం నెదర్లాండ్స్ చేతిలో మాత్రమే ఓడిన భారత్, బలమైన చైనా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్లను డ్రాలతో నిలువరించి, సౌతాఫ్రికాను 6–1 తో చిత్తు చేసింది. ఈ ఘనతపై హాకీ ఇండియా ప్రెసిడెంట్ పద్మశ్రీ దిలీప్ టిర్కీ స్పందిస్తూ జట్టును కొనియాడాడు. "భారత మహిళల హాకీ చరిత్రలో ఇది నిజంగా ఒక అద్భుతమైన ఫలితం. 52 ఏళ్ల తర్వాత ప్రపంచకప్‌లో ఐదో స్థానాన్ని దక్కించుకోవడం జట్టు కఠిన శ్రమ, పోరాట పటిమకు నిదర్శనం. మా ప్రశంసలకు గుర్తుగా జట్టుకు 50 లక్షల రూపాయల నగదు బహుమతిని ప్రకటిస్తున్నాను. ఇది రాబోయే టోర్నీల్లో మరింత ఉన్నత స్థాయికి చేరేందుకు ప్లేయర్లకు స్ఫూర్తినిస్తుందని ఆశిస్తున్నాను" అని తెలిపాడు. హాకీ ఇండియా సెక్రటరీ జనరల్ భోలా నాథ్ సింగ్ కూడా మాట్లాడుతూ కెప్టెన్ సలీమా టెటే బృందం దేశం గర్వించేలా చేసిందని, ఆసియన్ గేమ్స్ కు ముందు ఇది గొప్ప ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందని పేర్కొన్నాడు. తొలి రెండు క్వార్టర్లలో ఇరు జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొనగా గోల్స్ నమోదు కాకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. భారత గోల్ కీపర్ బిచ్చు దేవి, డిఫెన్స్ విభాగం జర్మనీ పెనాల్టీ కార్నర్లను సమర్థవంతంగా అడ్డుకున్నాయి. అయితే హాఫ్ టైమ్ తర్వాత భారత జట్టు దూకుడు పెంచి, ఫలితాన్ని సాధించింది. 43వ నిమిషంలో ఇషికా చౌదరి రివర్స్ లిఫ్ట్ షాట్‌తో తొలి గోల్ సాధించి భారత్‌కు 1–0 ఆధిక్యం అందించింది. ఆ తర్వాత నిమిషంలోనే దక్కిన పెనాల్టీ కార్నర్‌ను నవ్‌నీత్ కౌర్ గోల్‌గా మార్చడంతో స్కోరు 2–0 తో డబులైంది. 47వ నిమిషంలో నవ్‌నీత్ కౌర్ మరోసారి అద్భుత ఫీల్డ్ గోల్ చేసి ఆధిక్యాన్ని 3–0 కి పెంచింది. 59వ నిమిషంలో జర్మనీ తరఫున లిన్ క్రింగ్స్ ఒక గోల్ సాధించి లోటును తగ్గించినప్పటికీ, భారత జట్టు పట్టు సడలించలేదు. వెటరన్ గోల్ కీపర్ సవితా పూనియా ఆఖరి క్వార్టర్‌లో కీలకమైన పెనాల్టీ కార్నర్‌ను నిలువరించి భారత్ విజయాన్ని ఖాయం చేసింది. చీఫ్ కోచ్ జోర్డ్ మారిజ్నే మార్గదర్శకత్వంలో భారత్ 3–1 తో మ్యాచ్‌ను ముగించి ప్రపంచ వేదికపై సరికొత్త చరిత్ర సృష్టించింది.

# సౌతాఫ్రికాపై నమీబియా సంచలన విజయం!

ఓడలు బళ్ళు అవుతాయి, బళ్ళు ఓడలవుతాయి" అంటే ఇదేనేమో. వరల్డ్ బెస్ట్ క్రికెట్ టీమ్‌లో ఒకటైన సౌతాఫ్రికాకు బిగ్ షాక్ తగిలింది. పసికూన నమీబియా చేతిలో ఘోర పరాభావం ఎదురైంది. జింబాబ్వే, నమీబియా, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న ముక్కోణపు టీ20 సిరీస్‌లో సఫారీ టీమ్ శుభారంభం చేయలేకపోయింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించి నమీబియా 18 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను ఓడించింది. ఈ విజయంతో నమీబియా సరికొత్త చరిత్రను లిఖించింది. అంతర్జాతీయ టీ20ల్లో సౌతాఫ్రికాపై నమీబియాకు ఇది రెండో విజయం. గతేడాది జరిగిన ట్రై సిరీస్‌లోనూ నమీబియా 4 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను ఓడించింది. దాంతో సౌతాఫ్రికాను రెండు సార్లు ఓడించిన తొలి అసోసియేట్ టీమ్‌గా నమీబియా చరిత్రకెక్కింది. టీ20ల్లో సౌతాఫ్రికాను నెదర్లాండ్స్ ఒకసారి ఓడించింది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2022లో ఆ జట్టు ఈ విజయం సాధించింది. మరే అసోసియేట్ టీమ్ సౌతాఫ్రికాను ఓడించలేదు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన నమీబియా 20 ఓవర్లలో 9 వికెట్లకు 163 పరుగులు చేసింది. జాన్ ఫ్రైలింక్(38 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 60) హాఫ్ సెంచరీతో రాణించగా.. లౌరెన్ స్టీన్‌కాంప్(29 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 41) దూకుడుగా ఆడాడు. సౌతాఫ్రికా బౌలర్లలో ప్రేనెలన్ సుబ్రాయెన్ మూడు వికెట్లు తీయగా.. డాన్ జాన్సెన్, బ్యోర్న్ ఫోర్టుయిన్ రెండేసి వికెట్లు పడగొట్టారు. న్కోబాని మోకోయెనా, డెవాల్డ్ బ్రెవిస్ తలో వికెట్ తీసారు. అనంతరం సౌతాఫ్రికా 20 ఓవర్లలో 9 వికెట్లకు 145 పరుగులే చేసి ఓటమిపాలైంది. డెవాల్డ్ బ్రెవిస్(50 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 75) రాణించినా ఫలితం లేకపోయింది. చివరి ముగ్గురు బ్యాటర్లు డకౌట్‌గా వెనుదిరగడం సౌతాఫ్రికా కొంపముంచింది. అయితే ఈ ముక్కోణపు సిరీస్‌కు సౌతాఫ్రికా ప్రధాన ఆటగాళ్లంతా దూరంగా ఉన్నారు. ద్వితీయ శ్రేణి టీమ్‌తో సౌతాఫ్రికా ఈ సిరీస్ ఆడుతోంది. ఏది ఏమైనా.. సౌతాఫ్రికాపై నమీబియా విజయం హాట్‌టాపిక్‌గా మారింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా

CINEMA



# సరైన జోడీ కుదిరితే రెండో పెళ్లికి ఓకే

దక్షిణాది సినీ పరిశ్రమలో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన సీనియర్ నటి ప్రేమ.. తన వ్యక్తిగత జీవితంపై వచ్చిన పలు రూమర్లకు తాజాగా చెక్ పెట్టారు. ముఖ్యంగా తనకు క్యాన్సర్ వచ్చిందంటూ గతంలో జరిగిన ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో తన రెండో వివాహంపై వస్తున్న వార్తలపైనా ఆమె ఆసక్తికరంగా స్పందించారు. జీవితాంతం తనకు తోడుగా ఉండే సరైన వ్యక్తి దొరికితే వయసుతో సంబంధం లేకుండా పెళ్లి చేసుకోవడానికి సిద్ధమేనని ఆమె పేర్కొన్నారు. కాగా, తెలుగు, కన్నడ చిత్ర పరిశ్రమల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రేమ.. వెంకటేష్ సరసన నటించిన 'ధర్మచక్రం', కోడి రామకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన 'దేవి' వంటి సినిమాల తో తెలుగు ప్రేక్షకులకు ఎంతో దగ్గరయ్యారు.

# కిరణ్ అబ్బవరం మూవీకి హతః టైటిల్

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటుడిగానే కాకుండా నిర్మాతగానూ తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇటీవల దాదాపు 50 మంది కొత్తవాళ్లతో తెరకెక్కిన విలేజ్ డ్రామా 'తిమ్మరాజుపల్లి టీవీ' తో నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన కిరణ్.. ఇప్పుడు తన బ్యానర్ నుంచి రెండో ప్రాజెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధమయ్యారు. ఈ కొత్త సినిమాకు 'హతః' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు.'హతః' టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను మేకర్స్ చాలా విభిన్నంగా రూపొందించారు. వీడియో ప్రారంభంలో ఒక చీకటి వాతావరణం కనిపించగా.. ఆ తర్వాత కెమెరా ఒక డార్క్ బాక్స్ వైపు జూమ్ అవుతుంది. ఆ బాక్స్‌లో ఒక పిల్లి కనిపిస్తుంది. చివర్లో 'హతః' అనే టైటిల్‌ను రివీల్ చేశారు. అయితే అసలు ట్విస్ట్ అక్కడే ఉంది. ఈజ్ ద క్యాట్ అలైవ్ ఆర్... అంటూ మేకర్స్ ఇచ్చిన క్యాప్షన్ సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచింది. పిల్లి బతికే ఉందా? లేదా? అనే ప్రశ్నతోనే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించే ప్రయత్నం చేశారు. సినిమా కథ, జానర్, పాత్రలు వంటి విషయాలను ప్రస్తుతానికి పూర్తిగా రహస్యంగా ఉంచారు. 'హతః' గురించి మేకర్స్ చెబుతున్న మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఇప్పటివరకు ప్రేక్షకులు చూడని తరహా కథతో ఈ సినిమా రూపొందుతోందట. సాధారణ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా, కొత్త జానర్‌లో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. టైటిల్‌తో పాటు గ్లింప్స్, క్యాప్షన్‌లోనూ మిస్టరీని కొనసాగించడంతో అసలు సినిమా ఏ జానర్‌కు చెందింది? కథ ఏంటి? అనే ప్రశ్నలు మొదలయ్యాయి. ముఖ్యంగా ఒక్క పిల్లిని ప్రధానంగా చూపిస్తూ టైటిల్‌ను ప్రకటించడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీస్తోంది. 'తిమ్మరాజుపల్లి టీవీ' తర్వాత కిరణ్ అబ్బవరం నిర్మాణంలో వస్తున్న రెండో ప్రాజెక్ట్ ఇది. కిరణ్ అబ్బవరం, పౌర్ణమి ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమాకు అనుష్ గోరాక్ రచన, దర్శకత్వంతో పాటు సినిమాటోగ్రఫీ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ చిత్రంలో కుష్లు మద్దాల, రెహ్మాన్, నమ్రిత ఎంవీ, తనూజ పుట్టస్వామి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జెసిన్ జార్జ్ సంగీతం అందిస్తుండగా, అఖిల్ చక్రవర్తి ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం 'హతః' చిత్రానికి సంబంధించిన షూటింగ్, కథ, పాత్రలు, విడుదల తేదీ వంటి వివరాలను మేకర్స్ సస్పెన్స్‌లోనే ఉంచారు. టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌తోనే సినిమాపై ఆసక్తిని పెంచిన చిత్రబృందం.. త్వరలోనే మరిన్ని అప్డేట్స్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.






# 200 కోట్ల వైపు ఇరుముడి దూకుడు

మాస్ మహారాజా రవితేజకు మరో బ్లాక్‌బస్టర్ హిట్ దక్కింది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన 'ఇరుముడి' సినిమా బాక్సాఫీస్ వద్ద అంచనాలకు మించి దూసుకెళ్తోంది. విడుదలైనప్పటి నుంచి ప్రేక్షకుల నుంచి వస్తున్న అద్భుతమైన స్పందనతో ఈ సినిమా వరల్డ్‌వైడ్‌గా ఇప్పటికే రూ.150 కోట్ల గ్రాస్ మార్క్‌ను దాటింది. ప్రస్తుతం అదే జోరును కొనసాగిస్తూ మరో భారీ మైలురాయిని అందుకునే దిశగా పరుగులు పెడుతోంది. 'ఇరుముడి' సినిమాకు ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్‌కు తాజా టికెట్ సేల్స్‌నే నిదర్శనంగా చెప్పొచ్చు. ప్రముఖ ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్స్ బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ ద్వారా ఇప్పటివరకు ఈ సినిమా 70 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. ఒక ప్రాంతీయ సినిమా ఈ స్థాయిలో టికెట్లను విక్రయించడం అరుదైన విషయంగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'ఇరుముడి' ఇప్పుడు రూ.200 కోట్ల వరల్డ్‌వైడ్ గ్రాస్ దిశగా అడుగులు వేస్తోంది. ఇకపోతే రవితేజ మాస్ ఇమేజ్‌కు తగ్గ కమర్షియల్ అంశాలతో పాటు కథకు, భావోద్వేగాలకు ప్రాధాన్యత ఇవ్వడం 'ఇరుముడి' విజయానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా చెబుతున్నారు. దర్శకుడు శివ నిర్వాణ తనదైన శైలిలో కథను తెరకెక్కించడంతో ప్రేక్షకులు సినిమాతో కనెక్ట్ అవుతున్నారని చిత్ర బృందం భావిస్తోంది. రవితేజ తన పాత్రలో మాస్ ఎనర్జీతో పాటు భావోద్వేగాలను కూడా బలంగా పండించారని అభిమానులు ప్రశంసిస్తున్నారు. సినిమాలోని కీలక సన్నివేశాలు ప్రేక్షకులను కదిలి స్తున్నాయని, ముఖ్యంగా క్లైమాక్స్ ఎమోషనల్ సీన్స్‌కు థియేటర్లలో మంచి స్పందన వస్తుంది. అయ్యప్ప స్వామి భక్తి, తండ్రీకూతుళ్ల మధ్య ఉండే ఆత్మీయ అనుబంధాన్ని ప్రధానంగా తీసుకుని ఈ సినిమాను రూపొందించారు. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న కీలకమైన 'ఇరుముడి కట్టు' వీడియో సాంగ్‌ని మేకర్స్ ఘనంగా విడుదల చేశారు. 'కట్టు కట్టు ఇరుముడి కట్టు' అంటూ సాగే ఈ గీతం విడుదలైన వెంటనే యూట్యూబ్‌తో పాటు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ ఈ పాటకు అందించిన ట్యూన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హై–వోల్టేజ్ భక్తి సంగీతం, అయ్యప్ప మాలధారుల నృత్యాలు, 'స్వామియే శరణమయ్యప్ప' అనే నామస్మరణతో సాగుతున్న ఈ గీతం శ్రోతలను ఆకట్టుకుంటోంది. పాటను వింటున్న సమయంలోనే భక్తిభావం కలిగేలా మ్యూజిక్‌ను కంపోజ్ చేసిన తీరు ప్రశంసలు అందుకుంటోంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# విద్యార్థుల హక్కులు అణిచివేస్తే సమరశీల ఉద్యమాలు -- నల్గొండ సభలో ఐషీ ఘోష్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

విద్యావ్యవస్థను ప్రైవేటీకరిస్తూ, ప్రశ్నించే విద్యార్థుల భవిష్యత్తును వ్యాపార సరుకుగా మారుస్తున్న పాలకుల నిరంకుశ విధానాలపై ఎస్ఎఫ్ఐ అఖిల భారత జాయింట్ సెక్రటరీ ఐషీ ఘోష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.






నల్గొండలోని టీఎన్జీవోస్ భవన్‌లో సెప్టెంబర్ 2న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన 'జన్-జెడ్' భారీ బహిరంగ సభకు ఆమె ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. జంతర్ మంతర్ వేదికగా సాగిన చారిత్రాత్మక విద్యార్థి ఉద్యమ విజయం వీధుల్లో నిలబడిన ప్రజల ఐక్య శక్తేనని, అధికార పీఠాల్లోని నిరంకుశత్వం కంటే ప్రజల ఐక్యతే మహత్తరమైనదని స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీకేజీలకు ఎన్టీఏ వైఫల్యమే కారణమని ఆరోపించారు. పోటీ పరీక్షల కుంభకోణాల వల్ల మనోవేదనకు గురై 22 మంది విద్యార్థులు చనిపోవడం ఆత్మహత్యలు కావు, ప్రభుత్వాల 'ఇన్‌స్టిట్యూషనల్ మర్డర్స్' అని మండిపడ్డారు. గత 7 ఏళ్లలో దేశవ్యాప్తంగా లక్షకు పైగా ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని, విగ్రహాలకు, ఫ్లెక్సీలకు కోట్లు తగలేసే ప్రభుత్వాలు విద్యావ్యవస్థకు నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. జంతర్ మంతర్ ఉద్యమాన్ని అణచివేసేందుకు ఇంటర్నెట్ జామర్లు పెట్టినా, విద్యార్థులు వెనక్కి తగ్గకుండా పోరాడి పాలకుల మెడలు వంచారని గుర్తుచేశారు. కత్తి కంటే పెన్ను పదునైనదని, దానితోనే విప్లవాత్మక మార్పు సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు ఎస్.రజనీకాంత్, టి.నాగరాజు, డి.కిరణ్, ఎం.మమత, జిల్లా నాయకులు ఆకారపు నరేష్, కె.శంకర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఇతర విద్యార్థి, యువజన నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వృద్ధ దంపతులకు అండగా నిలిచిన సమాచార హక్కు వికాస సమితి



అక్షరకలం నల్లగొండ

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం దుబ్బాతండకు చెందిన భూక్యా మాల్సూర్ వృద్ధ దంపతులకు సమాచార హక్కు వికాస సమితి నాయకులు అండగా నిలిచారు. ?వ్యక్తిగత పనిమీద మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయానికి వచ్చిన సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్ర మాద కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు బైరు సైదులు గౌడ్... అక్కడ ఇబ్బంది పడుతున్న వృద్ధ దంపతులను పలకరించారు. భూమి పట్టా హక్కులు పొందిన తమ ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు తమను పట్టించుకోవడం లేదని, పోషణకు, వైద్యానికి డబ్బులు ఇవ్వడం లేదని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన నాయకులు, పిల్లలను పిలిపించి వృద్ధుల సంరక్షణ చట్టం (2007, సవరణ 2011) గురించి వివరించారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే ఆర్డీవో ద్వారా భూమి పట్టా హక్కులను రద్దు చేయించే అధికారం ఉందని హెచ్చరించి, కౌన్సిలింగ్ నిర్వహించారు. దీంతో మనస్పర్థలు వీడిన పిల్లలు, తల్లిదండ్రులకు సరైన నివాసం, ఆహారం కల్పిస్తామని ఒప్పంద పత్రం రాసిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ వ్యాప్తంగా నిరాధారణకు గురయ్యే వృద్ధులకు సంస్థ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వృద్ధులు సాయం కోసం ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్ 14567 ను సంప్రదించాలని సూచించారు.

## కాంగ్రెస్ 1000 రోజుల దగాపై బీఆర్ఎస్ సమరభేరి

--ధర్నాలో పాల్గొన్న మాజీ ఎంపీపీ తోకల వెంకన్న

అక్షరకలం, చండూరు

కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల పాలనా వైఫల్యాలు, నెరవేర్చని హామీలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2న రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు శ్రీకారం చుట్టగా, మునుగోడు నియోజకవర్గంలో 'బాకీ కార్డుల' ద్వారా గ్రామగ్రామాన కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ పిలుపును అందుకుని




మునుగోడు పట్టణ కేంద్రంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో చండూర్ మండల మాజీ ఎంపీపీ తోకల వెంకన్న పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను దగా చేసిన కాంగ్రెస్ తీరును ఇంటింటికీ తిరిగేసి ఎండగడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళికి అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా పదోన్నతి

--మంత్రి కోమటిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మురళి



అక్షరకలం నల్గొండ

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ (టీఎన్జీవో) జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్న నాగిళ్ల మురళికి పదోన్నతి లభించింది. కో- ఆపరేటివ్ డిపార్ట్మెంట్లో సీనియర్ ఇన్స్పెక్టర్ నుంచి అసిస్టెంట్ రిజిస్టర్ గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా బుధవారం రాష్ట్ర రోడ్లు, భవనాలు , సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారిని హైదరాబాదులో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ సేవకులుగా పనిచేస్తూ వారి మన్ననలు పొందాలని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచించారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలులో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కీలకమని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేపూరి నరసింహ చారి, టీఎన్జీవో మాజీ పూర్వ జిల్లా అధ్యక్షుడు ఏడుదొడ్ల వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి జే.శేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఆశయాలతో పేదల సంక్షేమానికి ప్రాధాన్యం

--రూ.1.12 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

--దేవరకొండ ఆసుపత్రిలో దయాలసిస్ సేవలు, సదరం క్యాంపులు విస్తరణ

అక్షరకలం దేవరకొండ

పేదలు, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి జీవితాంతం కృషి చేసిన దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం వైఎస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా తన నివాసంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదవాడి కన్నీరు తుడవడమే నిజమైన రాజకీయమని ఆచరణలో చూపించిన మహానేత వైఎస్సార్ అని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 8 మండలాలకు చెందిన 242 మంది



లబ్ధిదారులకు మొత్తం రూ.1.12 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలు అప్పులపాలు కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సహాయం అందిస్తోందని తెలిపారు. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో ఉన్న 5 పడకల దయాలసిస్ కేంద్రాన్ని 10 పడకలకు విస్తరించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. దీనివల్ల కిడ్నీ రోగులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే ఉచిత వైద్యం అందుతుందని చెప్పారు. అలాగే దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ల కోసం నల్లగొండకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దేవరకొండ ఆసుపత్రిలోనే ప్రతి సోమవారం, శుక్రవారం సదరం క్యాంపులు నిర్వహించేలా ఏర్పాట్లు చేశామన్నారు. సేవలు ప్రజల వద్దకే రావాలన్నదే ప్రజా పాలన ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మారుపాక సురేష్ గౌడ్, జటావత్ హరినాయక్, దొండేటి మల్లారెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, ఊట్కూరి వేమన్ రెడ్డి, మేకల రాజేందర్ రెడ్డి, కిన్నెర హరికృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 5న దేవరకొండ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ప్రారంభం

ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేసిన క్లబ్ సభ్యులు

అక్షరకలం దేవరకొండ



దేవరకొండ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కోరుతూ శాసనసభ్యుడు నేనావత్ బాలు నాయక్ కి క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. బుధవారం మార్కెట్ యార్డ్‌లో క్లబ్ అధ్యక్షుడు జంతుక లింగం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసిన ప్రతినిధులు, సెప్టెంబరు 5వ తేదీన నిర్వహించనున్న ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రావాలని కోరారు. ఈ సందర్భంగా విలేకరుల సంక్షేమం, ప్రెస్ క్లబ్ భవిష్యత్ కార్యక్రమాలపై ఎమ్మెల్యేతో చర్చించారు. విలేకరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ప్రారంభోత్సవ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజలను వంచించిన కాంగ్రెస్ --మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

అక్షరకలం దేవరకొండ

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 'ఆరు గ్యారెంటీలు' సహా 420 హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర



ప్రజలను తీవ్రంగా వంచించిందని దేవరకొండ మాజీ శాసనసభ్యుడు రమావత్ రవీంద్ర కుమార్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ కార్యవర్గ అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనకు నిరసనగా బుధవారం దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, బస్‌స్టాండ్ వద్ద మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... దేవాలయాల్లో దేవుళ్ల సాక్షిగా ఒట్లు వేసి గ్యారెంటీ కార్డులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు, అధికారంలోకి వచ్చాక ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు. 100 రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి 1000 రోజులు కావస్తున్నా పురోగతి శూన్యమన్నారు. మహిళలకు ఇవ్వాల్సిన నెలకు రూ.2,500 భృతి, కళ్యాణలక్ష్మి తులం బంగారం, రైతులకు ఎకరానికి రూ.15,000 రైతు భరోసా, ధాన్యం బోనస్, వృద్ధులు-దివ్యాంగుల పింఛన్ల పెంపు, నిరుద్యోగ భృతి వంటి అనేక హామీలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ప్రభుత్వం ప్రజలకు చెల్లించాల్సిన అన్ని బకాయిలను వెంటనే చెల్లించి హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నారాయణపురంలో ఎంఆర్ఓకు జేఏసీ, డీఎస్పీ వినతిపత్రం

అక్షరకలం చౌటుప్పల్



?రాష్ట్రంలో నిలిచిపోయిన రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, డీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల ఎమ్మార్వోకు డీఎస్పీ జిల్లా కార్యదర్శి ఏర్పుల సురేష్, జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల శాంతి కుమార్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఫీజులు రాక 30 లక్షల మంది విద్యార్థులు, కోటి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బకాయిలు ఆలస్యమై విద్యార్థుల చదువులు ఆగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగస్వామి, జలంధర్, సందీప్, సాయి, శివాజీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపూర్‌లో 'భారతి భూ రీ సర్వే'ను పరిశీలించిన ఆర్డీవో

అక్షరకలం బిబినగర్



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహాదేవపూర్ గ్రామంలో బుధవారం చేపట్టిన 'భారతి భూ రీ సర్వే' కార్యక్రమాన్ని ఆర్డీవో కృష్ణారెడ్డి, తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు, సర్వేయర్లకు సూచించారు. ?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్, ఉప సర్పంచ్ భవాని కరుణాకర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి కిషోర్ రెడ్డి, వార్డు సభ్యులు మునిగాల కృష్ణ, వెంగళ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే ధర్మకర్తలు ఆంజనేయులు గౌడ్, చెవుల సురేందర్ రెడ్డి, మునిగల సంజీవతో పాటు గ్రామ పెద్దలు చెవుల బాల్రెడ్డి, చెవుల పద్మారెడ్డి, చెవుల నరేందర్ రెడ్డి, సప్పిడి సంతోష్, దేవరకొండ రమేష్, మునిగల జగన్, స్థానికులు హాజరయ్యారు.

## స్వామి రామానంద తీర్థ లో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు --చైర్మన్ -డాక్టర్ కిషోర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి అక్షరకలం

యాదాద్రి భువనగిరి జిల్లాలోని యువతీయువకులకు పోచంపల్లి మండలం జలాల్ పూర్ లోని స్వామి రామానంద తీర్థ లో అందించే ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవాలని స్వామి రామానంద తీర్థ చైర్మన్ డాక్టర్ ఎన్. కిషోర్ రెడ్డి కోరారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో "దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన" పథకం ద్వారా స్వామి రామానంద తీర్థ లో యువతకు మూడు నెలల పాటు ఉచిత భోజనంతో కూడిన ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన అన్నారు. అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్, సోలార్ టెక్నీషియన్, ఎలక్ట్రీషియన్, ఆటోమొబైల్, మొబైల్ టెక్నీషియన్ , సీసీ టీవీ ఇన్స్టాలేషన్, కంప్యూటర్ హార్డ్వేర్ మరియు డాటా ఎంట్రీ ఆపరేటర్ లలో శిక్షణ అందించి ఉద్యోగ ఉపాధి కల్పిస్తామని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ పాసైన అభ్యర్థులు 18 నుండి 28 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 9133908000,9133908111, 9133908222, 9948466111లను సంప్రదించాలని కోరారు.

### మంతపురిలో వైఎస్సార్ 17వ వర్ధంతి వేడుకలు

అక్షరకలం ఆలేరు



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హాజరై వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ... వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత అని కొనియాడారు. ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా పేదలు, రైతుల జీవితాల్లో ఆయన వెలుగులు నింపారన్నారు. నేడు తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ప్రజా సంక్షేమ ధ్యేయంతో ముందుకు సాగుతోందని తెలిపారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# కాంగ్రెస్ వేయ్యి రోజుల విఫల పాలనపై బిఆర్ఎస్ సమర శంఖం

## --నల్గొండలో 'బాకీ కార్డుల' పంపిణీ, భారీ ధర్నా

అక్షరకలం నల్గొండ



కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలనను ఎండగడుతూ నల్గొండలో బిఆర్ఎస్ పార్టీ సమర శంఖం పూరించింది. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ, ఎంసి కోటిరెడ్డిల నాయకత్వంలో జిల్లా పార్టీ కార్యాలయం నుండి గడియారం సెంటర్ వరకు వందలాది బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. గడియారం సెంటర్లో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు మానవహారంగా ఏర్పడి, కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల విఫల పాలనపై నిరసన ఫ్లెక్సీలతో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ... మోసపు మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఆటో కార్మికులను దగా చేసిందని మండిపడ్డారు. ప్రతి వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని విమర్శిస్తూ, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులకు బిఆర్ఎస్ నాయకులు 'బాకీ కార్డులు' పంపిణీ చేశారు. నెలకు రూ. 2,500 చొప్పున ఇప్పటివరకు రూ. 82,500 బాకీ, కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం. వృద్ధులు, బీడీ కార్మికులు: రూ. 4,000 పింఛన్ చొప్పున రూ. 66,000 బాకీ. ?దివ్యాంగులు రూ. 6,000 పింఛన్ చొప్పున రూ. 66,000 బాకీ. ?విద్యార్థుల రూ. 12,000 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, విద్యా భరోసా కింద రూ. 5 లక్షలు, స్కూటీల హామీ బకాయి. రైతులు 5 ఎకరాలకు రూ. 1,02,000 రైతు భరోసా, రూ. 2 లక్షల రుణమాఫీ, రైతు కూలీలకు ఉపాధి హామీ కింద 2 ఏళ్లకు రూ. 24,000. నిరుద్యోగులు, ఆటో కార్మికులు నిరుద్యోగ భృతి రూ. 1,32,000, ఆటో కార్మికులకు 2 ఏళ్లకు రూ. 24,000 బాకీ. ఈ నెల 8వ తేదీ వరకు రోజుకో వర్గం తరపున నిరసనలు తెలుపుతామని, ఇందులో భాగంగా రేపు నియోజకవర్గంలోని అన్ని మండల రెవెన్యూ కార్యాలయాల ముందు 'రైతు సదస్సులు' నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, చీరా పంకజ్ యాదవ్, మాలే శరణ్య రెడ్డి, నిరంజన్ వలి, రేగట్టె మల్లికార్జున రెడ్డి, మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, మున్సిపల్ కార్పొరేటర్లు, మాజీ ఎంపీపీ లు, జడ్పీటీసీ లు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైఎస్సార్ 17వ వర్ధంతి వేడుకలు

--రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నాం --

-- ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

అక్షరకలం చౌటుప్పల్



విగ్రహావిష్కరణ ఒ అంజలి: బ్రాహ్మణ వెల్మలలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ?జన సంక్షేమానికి మార్గదర్శి: పేదలకు కార్పొరేట్ వైద్యం (ఆరోగ్యశ్రీ), ఉచిత విద్యుత్ వంటి చారిత్రాత్మక పథకాలు అందించిన మహోన్నత నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. ?ఉదయసముద్రం ప్రాజెక్ట్: ఫ్లోరైడ్ రహిత ప్రాంతం కోసం వైఎస్సార్ ప్రారంభించిన ఉదయసముద్రం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించామని తెలిపారు. ?కార్యకర్తలకు అభయం: కాంగ్రెస్ బలోపేతానికి చేరికలు మంచివే అయినా, నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరిగితే సహించేది లేదని, వారి తరపున తాను నిలబడతానని స్పష్టం చేశారు.

## నకిరేకల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

రూపుదిద్దుకుంటున్న భారీ ఏర్పాట్లు

ఏరియా ఆసుపత్రి ప్రారంభోత్సవం, బహిరంగ సభను

జయప్రదం చేయాలని కలెక్టర్ ఆదేశం

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకరం





ఈనెల 5 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా, నకిరేకల్ లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం, శంకుస్థాపనకు హాజరుకానున్న దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల ఐదున నల్గొండ జిల్లా, నకిరేకల్ కు హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారని, ఏరియా ఆసుపత్రి ప్రారంభం తర్వాత బహిరంగ సభకు వస్తారని, అక్కడే వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని, అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఆయా శాఖల ద్వారా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి జిల్లాలోని మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని డిఆర్ఓ ను ఆదేశించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, స్టేజి డయాస్, కుర్చీలు, తాగునీరు, టెంట్లు, పోలీస్ శాఖ తరపున అవసరమైన బందోబస్తు, బహిరంగ సభ నిర్వహించే స్టేడియం చుట్టు పక్కల శానిటేషన్ నిర్వహించాలని, పట్టణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్లు, మున్సిపల్ రోడ్లు, పంచాయతీ రోడ్లు, గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. అలాగే హెలిప్యాడ్ వద్ద పరిశుభ్రతతో పాటు, డబుల్ బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కవరేజ్ కి అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని, మొబైల్ టాయిలెట్లు ఏర్పాట్ల వంటి ఏర్పాట్లలో ఎలాంటి లోపం లేకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి,డిఆర్ఓ దశరథ్, జిల్లా అధికారులు హాజరయ్యారు.

## మల్లెపల్లిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కుంభం





అక్షరకలం వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని మల్లెపల్లి గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. రూ. 40 లక్షలతో నిర్మించిన డ్రైనేజీ, రూ. 10 లక్షలతో వేసిన సీసీ రోడ్డును ప్రజల వినియోగానికి అందుబాటులోకి తెచ్చారు. అలాగే రూ. 10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న 'మహిళా శక్తి' భవన నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భీమా నాయక్, పీఏసీఎస్ చైర్మన్ గరిసె రవి, సర్పంచ్ కుంభం వెంకటపాపి రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తిని సహాదేవ్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## చిట్యాలలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



చిట్యాల, సెప్టెంబరు 2 :(అక్షర కలం)

నల్గొండ జిల్లా చిట్యాల పురపాలక సంఘం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఉదయం పురపాలక సంఘ కార్యాలయంలో చైర్‌పర్సన్ పందిరి గీత రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.బిఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కార్మికులకు నెలనెలా జీతాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గురులింగం, వైస్ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి సైదులు, కౌన్సిలర్లు సత్యనారాయణ, పరమేశ్, షబానా అజీమ్, సందీప్ రాంరెడ్డి, మేనేజర్ ఫాతిమ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, శానిటరీ జవాన్లు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకలకు 'శాంతి' రథసారథ్యం

-- దిశా నిర్దేశం చేసిన కలెక్టర్ చంద్రశేఖర్

మండపాల రిజిస్ట్రేషన్ తప్పని సరి ... డీజేలకు నో ఎంట్రీ

--ఎల్ నినో ఎఫెక్ట్‌తో 'కృత్రిమ గుంతల' నిమజ్జనం

--పానగల్ చెరువులో వద్దు... వల్లభరావు చెరువులోనే నిమజ్జనాలు

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందరూ కలిసిమెలిసి ఈ సంవత్సరపు వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో గతంలో అన్ని రకాల ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవడం జరిగిందని, అదే మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకునేలా అందరూ సహకరించాలని కోరారు. గత సంవత్సరం ఎదురైన సమస్యలు తిరిగి ఉత్పన్నం కాకుండా చూడాలని, ప్రత్యేకించి వినాయక నిమజ్జనం చేసే చోట అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం వల్ల చెరువులు, కుంటలు, కాలువలలో నీరులేనందున ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, ఈ విషయాన్ని వినాయక విగ్రహాలు ప్రతిష్టాపించే వారికి, ప్రజలకు ముందుగానే తెలియజేయాలని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలు నిర్వహించాలని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసినట్లుగానే, డివిజన్ స్థాయిలో కూడా ఆర్డీవోలు, డిఎస్పీలు శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించాలన్నారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని చెరువులు, కుంటల వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాటు చేయాలని, ఎక్కడైనా నీరు సమృద్ధిగా లేనట్లయితే ఇరిగేషన్ అధికారులు విగ్రహాలు పూర్తిగా మునిగేలా గుంతలు తవ్వి నీరు నిలువ ఉండేలా చేసి నిమజ్జనానికి ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి వినాయక విగ్రహాన్ని పోలీసు అధికారులతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, సంబంధిత శాఖల అధికారులు కూడా ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు సహకారమందించాలన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే వారు విగ్రహాలు ఎక్కువ ఎత్తు లేకుండా చూడాలని, నల్గొండ పట్టణంతో పాటు, ఇతర చోట్ల విగ్రహాలకు కేబుల్ సమస్యలు వస్తున్నాయని, సమస్యలు రాకుండా, అలాగే తక్కువ ఎత్తులో వేలాడే విద్యుత్ తీగలను సరిచేయాలని అన్నారు. ప్రతి మండపానికి విద్యుత్ శాఖ ద్వారా తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, తాగునీటికి ఉపయోగించే పానగల్ వంటి చెరువులో విగ్రహాల నిమజ్జనం చేయకుండా వల్లభరావు చెరువుకు తీసుకెళ్లేలా చూడాలన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ వినాయక ఉత్సవాల సందర్భంగా పండాల్స్ ఏర్పాటు చేసినప్పటి నుండి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి కమిటీ సభ్యులు, అలాగే పండాల్ నిర్వాహకులు పోలీసుల తో సహకరించాలని కోరారు. ప్రతి వినాయక మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి వినాయక విగ్రహాన్ని పోలీసు తో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, వినాయక ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించడంలో శాంతి కమిటీ ముఖ్య పాత్ర పోషించాలని, మండపాల వద్ద డీజే ల ఏర్పాటుకు వీలులేదని, రాత్రి 10 గంటల వరకు మాత్రమే మైకులు వినియోగించుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. వినాయక విగ్రహాలు నమోదు చేసుకునేందుకు పోలీస్ తరఫున పోర్టల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో నిమజ్జనం వివరాలు, పండాల్ నిర్వహణ, తదితర వివరాలు నమోదు చేయాలన్నారు. నల్గొండ పట్టణంలో కిందికి వేలాడే విద్యుత్ తీగలు, కేబుల్ వైర్లను ముందే సరి చేయాలని, డిఎస్పీలు



డివిజన్, మండల్ వారిగా నీటి లభ్యత అందుబాటును దృష్టిలో ఉంచుకొని ఆర్డీవోలతో కలిసి సమన్వయ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. నల్గొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను సవ్యంగా నిర్వహించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని, శాంతియుత వాతావరణంలో వినాయక ఉత్సవాలను నిర్వహించుకునేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జనం జరిగేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా విగ్రహాలు ఏర్పాటుచేసిన చోట డస్ట్ బిన్ ఏర్పాటుతో పాటు, బ్లీచింగ్ పౌడర్, పరిశుభ్రత కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అందరు సహకరించాలన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఆఫీజ్ ఖాన్ మాట్లాడుతూ పండగలు ఏ ఒక్క మతానికి సంబంధించినవి కాదని, అందువల్ల అందరూ కలిసిమెలిసి వినాయక ఉత్సవాలను సవ్యంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేలా సహకరించాలని కోరారు. వినాయక ఉత్సవాల నిర్వహణకు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ నుండి కాకుండా జిల్లా కలెక్టర్ నిధుల నుండి బడ్జెట్ మంజూరు చేయాలని కోరారు. విగ్రహాల నిమజ్జనం, ఊరేగింపులను సమయానుకూలంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు .

స్థానిక సంస్థల ఇన్చార్జ్ కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలు స్థాపించేలా ప్రోత్సహించాలని, వ్యక్తిగతంగా కాకుండా గ్రూపులుగా విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల నీటి సమస్య ఉన్నందున నిమజ్జనం చేసే ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ప్రతి సంవత్సరం విగ్రహాల సంఖ్య పెరుగుతున్నందున నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, అలాగే పర్యావరణ పరిరక్షణ పై కూడా దృష్టి సారించాలని కోరారు. సాగర్ కాలువకు నీరు వదిలేలా చూడాలని జిల్లా కలెక్టర్ తో విజ్ఞప్తి చేశారు. ప్రతి డివిజన్, మండలాలలో కూడా శాంతి కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయాలని, వినాయక ఉత్సవాలు నిర్వహించే రోజులు శానిటేషన్ నిర్వహించాలని, కేబుల్ వైర్లు, తక్కువ ఎత్తులో ఉండే ఎలక్ట్రిక్ వైర్లను సరిచేయాలని, శివారు ప్రాంతాలలో కూడా లైటింగ్, రోడ్లపై దృష్టి సారించాలని, చర్లపల్లి సమీపంలోని భీమ సముద్రంలో కూడా వినాయక నిమజ్జనానికి చర్యలు తీసుకోవాలని, పోలీసు ద్వారా ప్రత్యేకించి పీస్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయాలని, గ్రామాలలో కూడా విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నందున అక్కడ కూడా శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని, కుండా, ప్రతిరోజు శానిటేషన్ నిర్వహించేలా చూడాలని, 19 లేదా 20 తేదీలో నల్గొండ పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని, గతంలో నిర్వహించినట్లుగానే ఈ సంవత్సరం కూడా వినాయక ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. డిఆర్ఓ దశరథ్, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, అడిషనల్ ఎస్పీ రమేష్, డిఎస్పీలు ఈ సమావేశానికి హాజరుకాగా, శాంతి కమిటీ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, వీర్ల చంద్రశేఖర్, గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, బిఆర్ఎస్ పార్టీ నుండి పిచ్చయ్య, సిపిఎం నుండి మహమ్మద్ సలీం, పశువుల సౌరయ్య, ఎండి. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు.

## చండూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

-- ఎకరానికి రూ. 20 వేల నష్టపరిహారం ఇవ్వాలి -- కళ్లెం సురేందర్ రెడ్డి

అక్షరకలం, చండూరు



వర్షాభావ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావం కారణంగా నల్లగొండ జిల్లా చండూరు మండలంలో పంటలు తీవ్రంగా నష్టపోయినందున, తక్షణమే చండూరును కరువు మండలంగా ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుడు కళ్లెం సురేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎండిపోయిన పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన మాట్లాడుతూ... సకాలంలో వర్షాలు పడక సాగు పూర్తిగా దెబ్బతిన్నదని, నీరు లేక వరి నారుమడులు ఎండిపోవడంతో పాటు పత్తి చేన్లు పూత, పిందె దశలోనే నాశనమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడినా నేలలు నెర్రెలు బారి, పెట్టిన పెట్టుబడి కూడా రాక రైతులు తీవ్ర అప్పుల పాలవుతున్నారని పేర్కొన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి చండూరును కరువు మండలంగా ప్రకటించడంతో పాటు, నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 20,000 చొప్పున ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఐసీడీఎస్ సీనియారిటీ రగడ.?

--పిడీ స్థానంలో జూనియర్‌కు అవకాశం !

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ (ఐసీడీఎస్) శాఖలో ఇన్‌ఛార్జి ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) నియామకంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రస్తుత జిల్లా ఐసీడీఎస్ పీడీ కృష్ణవేణికి జాయింట్ డైరెక్టర్‌గా పదోన్నతి లభించింది. ఆమె వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్‌జేడీ)గా నూతన బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ నేపథ్యంలో ఖాళీ కానున్న జిల్లా పీడీ స్థానంలో ఇన్‌ఛార్జి బాధ్యతలను మిర్యాలగూడ సీడీపీఓ కు అప్పగించే అవకాశం ఉన్నట్లు శాఖలో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ నిర్ణయంపై సీనియర్ అధికారుల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది

### సీనియర్లను కాదని జూనియర్‌కేనా?

జిల్లా పరిధిలోని తొమ్మిది ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో గత 15 సంవత్సరాలుగా సీడీపీఓలుగా విధులు నిర్వర్తిస్తూ సుదీర్ఘ అనుభవం, సీనియారిటీ ఉన్న అధికారులు పలువురు ఉన్నారు. వారిని పక్కన పెట్టి, కేవలం కొన్ని నెలల క్రితమే సీడీపీఓగా బాధ్యతలు చేపట్టిన మినిస్టీరియల్ స్టాఫ్ అయిన మిర్యాలగూడ సీడీపీఓకు కీలకమైన ఇన్‌ఛార్జి పీడీ బాధ్యతలు ఎలా అప్పగిస్తారనే చర్చ సాగుతోంది. సీనియారిటీ ఉన్న అధికారులను కాదని జూనియర్‌కు అవకాశం కల్పిస్తారా? లేక నిబంధనల ప్రకారం సీనియర్లకే పీడీ బాధ్యతలు అప్పగిస్తారా? అనేది శాఖాధికారుల ఉత్తర్వులు వెలువడితే గానీ స్పష్టత రాదు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
మెదక్ - సంగారెడ్డి - సిద్దిపేట

# సైబర్ విజ్ఞానంతోనే మోసాలకుచెక్....

## - వినాయకుడి బోధనలతో సైబర్ భద్రతపై అవగాహన....
## - పోస్టర్‌ను ఆవిష్కరించిన మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు...

మెదక్, సెప్టెంబర్ 02(అక్షర కలం)



సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సూచించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా రూపొందించిన సైబర్ భద్రత అవగాహన పోస్టర్‌ను బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆవిష్కరించారు. వినాయకుడి నుంచి సైబర్ భద్రత పాఠాలు' అనే సందేశంతో రూపొందించిన పోస్టర్‌లో సైబర్ మోసాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వినూత్నంగా వివరించారు. వినాయకుడి పెద్ద చెవులు ప్రతి విషయాన్ని జాగ్రత్తగా వినాలని, చిన్న కళ్లతో నిశితంగా గమనించాలని, పెద్ద తలతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచిస్తున్నట్లుగా పోస్టర్‌లో అవగాహన కల్పించారు. అత్యాశ, భయం, తొందరపాటు వంటి భావోద్వేగాలను సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మలుచుకుంటారని, ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు.తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్, మెసేజ్‌లు, ఈ-మెయిల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం, గుర్తుతెలియని యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం చేయవద్దన్నారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం/డెబిట్ కార్డు సమాచారం, పాస్‌వర్డ్‌లు, ఓటీపీ, పిన్ వంటి రహస్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ ఉద్యోగాలు, పెట్టుబడులు, రుణాలు, బహుమతులు, లాటరీల పేరుతో వచ్చే ఆకర్షణీయమైన ప్రకటనలను నమ్మి మోసపోవద్దని సూచించారు. సోషల్ మీడియాలో అపరిచితులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దన్నారు. ఖాతాల భద్రత కోసం బలమైన పాస్‌వర్డ్‌లు ఏర్పాటు చేసుకుని టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ వినియోగించాలని తెలిపారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని, డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ .సైబరక్రైమ్, జి ఓ వి .ఇన్ లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. మోసం జరిగిన వెంటనే స్పందిస్తే డబ్బును తిరిగి పొందే అవకాశాలుమెరుగుపడతాయని తెలిపారు. ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు.

## నేడు మాజీ మంత్రి హరీష్ రావు రాక....



కొల్చారం, సెప్టెంబర్ 02(అక్షర కలం)

మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి లో కొల్చారం మండలం మాజీ జెడ్పిటిసి ముఖ్యంగారి మేఘమాల సంతోష్ కుమార్ గ్రైనేట్ దుకాణం ప్రారంభం చేయుటకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గురువారం ఉదయం 11 గంటలకు హాజరు కానున్నారని ముత్యం గారి సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ రావు మాట్లాడుతూ బుధవారం ఉదయం హరీష్ రావు స్వగృహానికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించి గ్రైనేట్ దుకాణం ప్రారంభానికి రావాలని కొల్చారం మండలం బి ఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లడం జరిగిందని సంతోష్ కుమార్ తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు ను కలిసిన వారిలో కొల్చారం మండల యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు, అప్పాజీపల్లి ధనరాజ్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ని డెబ్బై సంవత్సరాలుగా ఆదరిస్తున్న పాలసీదారులకు మేము రుణపడి ఉన్నాం బ్రాంచ్ మేనేజర్ బాలరాజు

సంగారెడ్డి ప్రతినిధి,అక్షర కలం..



గత డెబ్బై సంవత్సరాలుగా ఎంతో నమ్మకంగా మా ఎల్ఐసి సంస్థను ఆదరిస్తున్న పాలసీ దారులకు కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని సంగారెడ్డి బ్రాంచ్ మేనేజర్ బాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా తమ బ్రాంచ్ లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిపామని తెలిపారు.డెబ్బై సంవత్సరాలలో అంచలంచలుగా ఎదుగుతూ పాలసీదారులకు ఆపదలో బంధువులా పాలసీదారుల ఆదరణ చూరగొన్న ఏకైక సంస్థ ఎల్ఐసి అని ఆయన తెలిపారు. ఇకపై కూడా పాలసీదారులకు కొత్త కొత్త పాలసీలు అందుబాటులోకి తెస్తూ పాలసీదారులకు మరింత చేరువగా కలిసి పని చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. డెబ్బై వసంతాలుగా తమను ఆదరిస్తున్న కస్టమర్ దేవుళ్లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

### చిన్నకోడూరు మండల కేంద్రంలో వై ఎస్ చిత్ర పటానికి పూల మాలతో ఘన నివాళులు.. ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్

అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ :02:

పేదల పెన్నిధి, సంక్షేమ పథకాల ప్రధాత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో అందించిన సేవలు చిరస్మరణీయమని ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ అన్నారు. బుధవారం చిన్నకోడూరులో వైస్సార్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన మాట్లాడుతూ పేదల కోసం ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రియింబర్స్మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన మహానేత అని కొనియాడారు.



ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు పాకాల భూపతి రెడ్డి ,ఎండి సలీం ,సింగిరాల లక్ష్మి ,జిల్లా జనరల్ సెక్రెటరీ పంతం శ్రీనివాస్ ,ఎస్సీ సెల్ మాజీ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మంద శ్రీకాంత్ ,ఎస్సీ సెల్ మాజీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పుట్ల యేసు ,మాజీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొమ్ము ప్రశాంత్ ,యూత్ కాంగ్రెస్ మాజీ ప్రెసిడెంట్ ఉడుత జయంత్, అంతగిరి శేఖర్ ,మాజీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, అల్లిపూర్ సొసైటీ మాజీ డైరెక్టర్ రెడ్డి మహేందర్ రెడ్డి ,అల్లిపూర్ ఉపసర్పంచ్ కొలనుపాక శ్రీనివాస్ రెడ్డి ,దుగ్యాని వెంకటేశం ,గొట్టిపర్తి చందు, కనకరాజు, జగన్, మహేష్ ,భాస్కర్ ,శ్రీనివాస్ ,దుర్గా చారి ,రాజిరెడ్డి ,జక్కుల నాగరాజ్ ,కొలను గణేష్ ,రాకేష్ ,అరుణ్ ,మల్లేశం ,కనకయ్య ,తిరుపతి రెడ్డి ,అరవింద్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి వేడుకలు

అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 02:




సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలీముద్దీన్ అహ్మద్,దాస అంజన్న,డీసీసీ మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, మైనారిటీ సెల్ జిల్లా చైర్మన్ రషద్,వాహబ్,ఎర్ర మహేందర్,మార్క పద్మ,అతిక్,మల్లేశం,తదితరులు పాల్గొని వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు.

## ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేయాలి...... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....





మెదక్, సెప్టెంబర్ 02(అక్షర కలం)

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా గుర్తించిన అనామలీస్, నాన్-లింక్డ్ కేసులను నిబంధనల ప్రకారం పరిష్కరించి, ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. బుధ వారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం కొనసాగుతున్న క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ ప్రక్రియ, డ్రాఫ్ట్ ఓటరు జాబితా అనంతరం గుర్తించిన కేసులపై సమీక్షించారు.జిల్లాలో మండలాల వారీగా గుర్తించిన అనామలీస్, నాన్-లింక్డ్ కేసులు, జారీ చేసిన నోటీసులు, నోటీసులు అందించిన వారి వివరాలు, పెండింగ్‌లో ఉన్న కేసుల పూర్తి సమాచారాన్ని సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత తేదీలో అవసరమైన ఆధారాలతో హాజరయ్యేలా బీ ఎల్ వో లు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఆమోదించబడిన డాక్యుమెంట్లలో ఏదైనా ఒకదాన్ని సమర్పించినప్పుడు, సంబంధిత పత్రాలను పరిశీలించి స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ ప్రక్రియ ఉద్దేశం అర్హులైన ఓటర్లను తొలగించడం కాదని, అవసరమైన ఆధారాల ద్వారా వారి వివరాలను ధృవీకరించడమేనని కలెక్టర్ స్పష్టం చేశారు. వివాహం, వలస, కుటుంబ వివరాల్లో మార్పులు, తల్లిదండ్రుల డాక్యుమెంట్లు అందుబాటులో లేకపోవడం వంటి ప్రత్యేక కేసులను నిబంధనల మేరకు పరిశీలించాలని తెలిపారు. ఇప్పటికీ ఆన్‌లైన్‌లో లింక్ చేసుకునే అవకాశం ఉన్న నాన్-లింక్డ్ కేసులను సంబంధిత వ్యక్తులకు తెలియజేసి వెంటనే పూర్తి చేయించాలని సూచించారు. ప్రతి బీ ఎల్ వో తమ పరిధిలోని కేసులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అవసరమైన డాక్యుమెంట్లు మరియు కేసుల పురోగతితో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. క్లిష్టమైన కేసులను ప్రత్యేకంగా గుర్తించి, అవసరమైన సందర్భాల్లో ఉన్నతాధికారుల మార్గదర్శకాలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అంబ దాస్ రాజేశ్వర్, ఎన్నికల విభాగం అధికారి గ ఫార్, డిప్యూటీ తాసిల్దార్ రాజేశ్వరి, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 'గేట్' ద్వారా అవకాశాలను అందిపుచ్చుకోండి

### గీతం విద్యార్థులకు గేట్ ఏరోస్పేస్ అకాడమీకి చెందిన అశోక్ నాయుడు సూచన

సంగారెడ్డి ప్రతినిధి,అక్షర కలం..



ఇంజనీరింగ్ లో గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (+ూజు) శ్రేష్ఠతకు ముఖద్వారం వంటిదని, దానిలో ఉత్తీర్ణత సాధించడం ద్వారా విజయవంతమైన వృత్తికి అపార అవకాశాలను అందిపుచుకోవచ్చని గేట్ ఏరోస్పేస్ అకాడమీకి చెందిన అశోక్ నాయుడు అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ నాతి వేణుకుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మహమ్మద్ అక్తర్ ఖాన్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అశోక్ నాయుడు ప్రసంగిస్తూ, గేట్ ద్వారా ఏరోస్పేస్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు అందుబాటులో ఉన్న విస్తృత శ్రేణి ఉద్యోగ అవకాశాలను వివరించారు. ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థలు (పీఎస్‌యూలు), రక్షణ సంస్థలు, పరిశోధనా సంస్థలు, ప్రైవేటు రంగంలో ఉన్న అవకాశాలను ప్రముఖంగా ప్రస్తావించారు. రక్షణ రంగంలోని వివిధ అవకాశాలను అశోక్ నాయుడు వివరిస్తూ, వాటిలో ఎయిర్ ఫోర్స్ కామన్ అడ్మిషన్ టెస్ట్ (ూఖీజూూ), కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ (జణూ), షార్ట్ సర్వీస్ కమిషన్ (ూూజ) టెక్నికల్, యూనివర్సిటీ ఎంట్రీ స్కీమ్ (ఖజూూ), టెక్నికల్ గ్రాడ్యుయేట్ కోర్సు (ు+జ), టీజజ ద్వారా ప్రవేశం వంటివి ఉన్నాయన్నారు. వీటితో పాటు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (నూూ), డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (ణ+జూ) వంటి సంస్థలలోని ఉద్యోగావకాశాల గురించి కూడా తెలియజేశారు. అంతే కాకుండా, పరిశోధన, ఉన్నత విద్యలో ఉన్న అవకాశాలను అన్వేషించమని అశోక్ నాయుడు విద్యార్థులను ప్రోత్సహించారు. వాటిలో రక్షణ రంగ పరిశోధనా సంస్థ (ణ=ఖూ/ణ=ఖూ)లో శాస్త్రవేత్తలుగా, భారత వైమానిక దళంలో టెక్నికల్ ఆఫీసర్లుగా, సీఎస్ఐఆర్ కింద జూనియర్ రీసెర్చ్ ఫెలోలుగా (జీ=ఖీం), ఐఐటీలు, ఐఐఎస్సీ వంటి ప్రముఖ సంస్థలలో పీజీ, పీహెచ్.డీ. వంటి కోర్సులలో చేరవచ్చని ఆయన తెలియజేశారు. లక్ష్యించిన దానిని ఏకాగ్రతతో సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అశోక్ నాయుడు విద్యార్థులకు ఉద్బోధించారు.

## విద్యతో పాటు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతయి

### క్రీడాలకు పేద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
### ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్

అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 02:

విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలూ అవసరమేనని అందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రతి క్రీడాకారుడినీ గ్రామ స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు రాణించేలా చొరవ చూపుతూ గతంలోనే సీఎం కప్ టార్చ్ ర్యాలీనీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల, జిల్లా కేంద్రలలో నిర్వహించిందని ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ అన్నారు. బుధవారం చిన్నకోడూరు ఉన్నత పాఠశాలలో ఎస్ జీఎఫ్ 70 వ మండల సమాఖ్య స్థాయి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా భావించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.రాబోయే 2036 లో ఒలంపిక్స్ తరహాలో తెలంగాణ లో క్రీడాలకు ఆదిత్యం ఇవ్వాలనే సంకల్పం తో ప్రభుత్వం సుమారు 750 కోట్లతో గచ్చిబౌలి లోని స్పోర్ట్స్ స్టేడియం నుతీర్చిదిద్దుతురన్నారు.అంతేకాకుండా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తిరుపతి, ఆయా పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, పీడీలు, ఉప సర్పంచ్ లు కన్నా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సలీమ్, భూపతి రెడ్డి, లక్ష్మి, వార్డు మెంబెర్స్ రఘు, తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## పవన్ కళ్యాణ్ దేశం గర్వించదగ్గ నాయకుడు .. దాసరి పవన్

అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 02:

ఈ రోజు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు, జనసేన పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి దాసరి పవన్ ఆధ్వర్యంలో సిద్దిపేట లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా ఉదయం శరబెశ్వరా ఆలయం లో అభిషేకం,అర్చన,పూజ కార్యక్రమలు నిర్వహించిన అనంతరం బైక్ ర్యాలీ, అంబేద్కర్ విగ్రహనికి పాలాభిషేకం పూల మాల వేసి నివాళులు అర్పించిన తరువాత ప్రభుత్వ ఆసుపత్రి లో పండ్ల పంపిణి,రక్తదాన శిబిరం నిర్వహించిన అనంతరం అభయ జ్యోతి మానసిక వికలాంగుల కేంద్రం లో కేక్ కటింగ్, మహిళలకు చీరల పంపిణి, అన్నదాన కార్యక్రమం, జనసైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పవన్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ని భవిష్యత్తులో ముఖ్యమంత్రి కావాలని, తెలంగాణా లో రానున్న ఎన్నికలల్లో ఎంపీటీసీ. జడ్పీటీసీ ఎన్నికలల్లో ప్రతి ఒక నాయకుడుపోటీచేయాలన్నారు. రాష్ట్రము లో జనసేన విజయం సాధిస్తే బీసీ ముఖ్యమంత్రి అవుతారని పవన్ కళ్యాణ్ తెలిపినవిషయాన్నీగుర్తుచేశారు.తెలంగాణా వ్యాప్తంగా జనసేన పార్టీ లోకి పెద్ద ఎత్తున చేరికలు రానున్న రోజులలో జనసేన విజయానికి సూచిక అన్నారు.ఈ కార్యక్రమాలలో గొడుగు శివ కృష్ణ,మల్లేశం.,ప్రశాంత్,బాలు, నరేష్,ఐమాద్,రఘు,అక్కలదేవి, రమేష్,హరీష్,శ్రీనివాస్,రవి, మహేష్,సురేష్,స్వామి, అజయ్,లక్ష్మణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955

# ఏజెన్సీ ఏరియాలోని గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి... డి ఎం హెచ్ ఓ డాక్టర్ తుకారం రాథోడ్,

అక్షర కలం / భద్రాచలం

వర్షాకాలం నడుస్తున్నందున ఏజెన్సీ ఏరియాలోని గిరిజన గ్రామాలలో వైరల్ ఫీవర్ తో పాటు డెంగ్యూ మలేరియా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సంబంధిత మెడికల్ ఆఫీసర్లు వైద్య సిబ్బంది ప్రత్యేక ప్రణాళికలరూపొందించుకొని అమలు చేయడం వలన సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చని జిల్లా వైద్యాధికారి తుకారం రాథోడ్ అన్నారు. బుధవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో డివిజన్ స్థాయి మలేరియా అధికారులు మరియు ఎల్ టి ఎస్ ఎం టి ఎస్ టెక్నికల్ అసిస్టెంట్లతో గిరిజన గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో దోమలు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని దోమలు ప్రభావం వల్ల మలేరియా డెంగు వ్యాధులు వ్యాప్తి చెంది గిరిజనులకు శారీరకంగా కాక ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా చూడవలసిన బాధ్యత



మనపై ఉన్నందున ఏజెన్సీ ఏరియాలోని పీహెచ్ లలో పనిచేసే వైద్య సిబ్బందితో పాటు మలేరియా అధికారులు ఇంటింటికి తిరిగి గిరిజనులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. ఏజెన్సీ ఏరియాలోని అన్ని సమస్యాత్మక గ్రామాలలో మొదటి విడతగా ఇంటీరియల్ రెసిడెన్షియల్ స్ప్రే చేయాలని, తదుపరి 30 రోజుల వ్యవధిలో రెండవ విడత అల్ప శెపో మిథ్రీన్ మందు స్ప్రే చేయాలని అన్నారు. దీనికి సంబంధించిన పూర్తి ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత మెడికల్ అధికారులకు ఆదేశించారు. అనంతరం అన్ని ప్రయోగశాల సేవల పనితీరు మరియు వివిధ కార్యకలాపాల పురోగతిని సమీక్షించడానికి సాంకేతిక నిపుణులు మరియు నాణ్యమైన ప్రయోగశాల సేవలు, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రామాణిక విధానాలకు కట్టుబడి, మరియు శాఖాపరమైన సూచనలను సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన సూచనలను ప్రయోగశాల సాంకేతిక నిపుణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎంహెచ్వో సైదులు, డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీధర్, మలేరియా సెక్టర్ అధికారి నగేష్, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ ల్యాబ్ టెక్నికల్ సూపర్వైజర్ పాల్గొన్నారు.

# మల్లేపల్లి ఓసీలో కేబుల్ చోరీకి బ్రేక్....

## కేబుల్‌ను తరలిస్తుండగా స్పెషల్ టీం దాడి.. దొంగలు పోలీసులకు అప్పగింత..

అక్షర కలం/ పినపాక.

మణుగూరు మల్లేపల్లి ఓసీ డంపర్ షెడ్‌లో కేబుల్ చోరీకి పాల్పడిన దొంగలపై సింగరేణి సెక్యూరిటీ విభాగం స్పెషల్ టీం, ఇంటెలిజెన్స్ టీం సంయుక్తంగా చర్యలు చేపట్టింది. జూనియర్ ఇన్స్పెక్టర్ బందెల విజేందర్ నేతృత్వంలో చురుగ్గా వ్యవహరించిన సిబ్బంది చోరీకి గురైన కేబుల్‌ను స్వాధీనం చేసుకు న్నారు. మంగళవారం రాత్రి సుమారు 9.25 గంటల సమయంలో మల్లేపల్లి ఓసీ డంపర్ షెడ్ నుంచి సుమారు 50 మీటర్ల 35 ఎస్ క్యూ ఎం ఎం ఆర్మర్డ్ కేబుల్ చోరీకి గురైనట్లు సమాచారం అందింది. చోరీ చేసిన కేబుల్‌ను మల్లేపల్లి చెరువు కట్ట సమీపంలో దొంగలు ఒలుస్తుండగా, సమాచారం అందుకున్న సెక్యూరిటీ డిపార్ట్మెంట్ స్పెషల్ టీం అక్కడికి చేరుకుంది. స్పెషల్ టీం రాకను గమనించిన దొంగలు అక్కడి నుంచి పరార య్యారు. అయితే చోరీ చేసిన కేబుల్ ను సిబ్బంది స్వాధీనం చేసుకున్నా రు. జూనియర్ ఇన్స్పెక్టర్ బందెల విజేందర్ స్వయంగా కేబుల్‌ను తీసుకువచ్చి మల్లేపల్లి ఓసీ డంపర్ షెడ్‌లో భద్రపరిచారు. అనంతరం దొంగతనానికి సంబంధం ఉన్న వ్యక్తు లను గుర్తించి మణుగూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. చోరీ ఘటనపై వేగంగా స్పందించి, సమా చారం సేకరించి, దొంగలను గుర్తించి పోలీసులకు అప్పగించడంలో సెక్యూరిటీ డిపార్ట్మెంట్ స్పెషల్ టీం, ఇంటెలిజెన్స్ టీం కీలక పాత్ర పోషించాయి. జూనియర్ ఇన్స్పెక్టర్ బందెల విజేందర్ నేతృత్వంలో సిబ్బంది సమన్వయంతో వ్యవహ రించడంతో చోరీకి గురైన విలువైన కేబుల్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవ డం సాధ్యమైంది. సింగరేణి ఆస్తుల పరిరక్షణలో భద్రతా సిబ్బంది అప్రమత్తంగా పనిచేస్తున్నారనే దానికి ఈ ఘటన మరో ఉదాహరణగా నిలిచింది.



# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన అట్టర్ ప్లాప్ సిపిఎం

అక్షర కలం/ కారేపల్లి :

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆర్ గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయడంలో ఈ వెయ్యి రోజుల పాలన అట్టర్ ప్లాప్ అయ్యిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. బుధవారంపార్టీ సింగరేణి మండల కమిటీ సభ్యులు మరియు శాఖ కార్యదర్శిల సమావేశం పండగ కొండయ్య అధ్యక్షతన జరగగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులైనా అమలు పూర్తిగా లేదని ఎందుకు ఉదాహరణ రెండు లక్షల




ఉద్యోగాలు ఇవ్వకపోవడం, పెన్షన్ల పెంపు లేకపోవడం, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లకు ఇచ్చిన పెంపును అమలు చేయకపోవడం, నిరుద్యోగ భృతి అమలు, ఇందిరమ్మ ఇండ్లు ఫైనల్ బిల్ ఇవ్వకపోవడం రెండో దశ ఇండ్ల హామీ అమలు జరుపకపోవడం, సీతారామ ప్రాజెక్టు ద్వారా సింగరేణి మండలానికి నీళ్లు ఇవ్వకపోవడం, భూభారతి ద్వారా పేదల దగ్గర ఉన్న 22ఏ పరిధిలోని భూమిని గుంజటం ఇలా చెప్పుకుంటూ పోతే ఆర్ గ్యారంటీ లే కాకుండా 420 హామీలను తుంగలో తొక్కిందని ఫ్యూచర్ సిటీ అంటూ పెట్టుబడుల కోసం దేశ దేశాలు తిరగడం ప్రజాధనాన్ని వృధా చేయడం, ప్రకృతి సహజంగా ఏర్పడిన తవ్వి మైనింగ్ మాఫియా చేయడం, జరుగుతున్న అభివృద్ధి పనులలో ఇందిరమ్మండ్లు రోడ్లు ప్రభుత్వ భవనాల నిర్మాణాలలో పర్సంటేజీలు తీసుకొని మంత్రులు ఎమ్మెల్యేలు తెగ బలుస్తున్నారని ప్రభుత్వ ఆఫీసులలో అవినీతి యదేచ్చగా సాగుతుందని పట్టించుకున్న దాఖల లేదని ఈశ్వర రావు విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కే నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు, కే ఉమావతి, రేగళ్ల మంగయ్య, అజ్మీర శోభన్ బాబు, జి వెంకన్న, ఎండి ఇస్మాయిల్, శాఖ కార్యదర్శిలు కురసం శ్రీను, దార్ల బాబు,ఎజ్జు ఏసురత్నం పాల్గొన్నారు

# ఇల్లందు పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన వైఫల్యం పై బి ఆర్ ఎస్ పార్టీ భారీ మహాప్రదర్శన.

## ఇల్లందు మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ ఆధ్వర్యంలో గులాబీ శ్రేణుల గులాబీమయం.

అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆధ్వర్యంలో పట్టణంలో బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో డప్పుల చప్పుల మధ్య హో రోత్తిన నినాదాల మధ్య కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన వైఫల్యంపై మహా ప్రదర్శన జరిగింది.

బానోత్ హరిప్రియ నిండు చూలాలై ఉండి కూడా బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల తో కలిసి నడుచుకుంటూ జెకె కాలనీలోని బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి జెకె కాలనీ, ప్రభుత్వ ఆసుపత్రి, పాత బస్టాండ్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు పాదయాత్ర చేశారు. నడవలేని స్థితిలో నడుస్తూ ఇబ్బంది పడుతూ కార్యకర్తలను ఉత్సాహ పరుస్తూ
కాంగ్రెస్ దగా పాలన
హామీల వైఫల్యంపై కదం తొక్కారు. ఇల్లందు పట్టణ,ఇల్లెందు మండల,కామేపల్లి గార్ల, బయ్యారం, టేకులపల్లి మండలాల మాజీ అధ్యక్షులు ముఖ్య నాయకులు, అన్ని మండలాల మహిళా విభాగం యూత్ విభాగం, అనుబంధ విభాగ, కార్యకర్తలు అభిమానులు, సుమారు 700 పైన వందలాదిమంది బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతోకలిసి 420 హామీలతో ప్రచురించిన 420 ఫీట్ల భారీ ఫ్లెక్సీ తో జై తెలంగాణ జై కేసీఆర్ జై కేటీఆర్ నినాదాలు డప్పు వాయిద్యాల మధ్య కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనను నిరసిస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన మోసపూరిత 6 గ్యారంటీలను 420 హామీలను ఎండగడుతూ మహా భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు బానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా అధికార కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కడం కోసం ప్రతి ఇంటికి గ్యారెంటీ కార్డులను పంచుతూ 6 గ్యారంటీలను 420 హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, ఆరు గ్యారెంటీ ల పేర్లతో బాండ్ పేపర్లు రాసిచ్చి 100 రోజుల్లోనే అమలు చేస్తామని ప్రజలను నమ్మబలికి వెయ్యి రోజులు గడుస్తున్నప్పటికీ ఆ హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు ఎన్నో, అమలు మాత్రం శూన్యం అని ఎన్నికల ముందు హామీల వర్షం కురిపించి తీర అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలపై నిర్లక్ష్యం వహించింది అని అన్నారు. ఆరు గ్యారంటీలు ఎక్కడ..,!?? రైతు భరోసా ఏమైంది..!!? కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఏమైందని..!!? రైతు కూలీలకు ఇస్తానన్న 12 వేల రూపాయలు ఏమయ్యాయని..!?? మహిళలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి.!!?? 500 కు గ్యాస్ సిలిండర్ ఎక్కడ అని..!!??యువతకు ఇచ్చిన ఉద్యోగాల మాట ఏమైంది...!? విద్యార్థులకు ఇస్తానన్న స్కూటీ ఏమైందని,ఫీజు రియంబర్స్ మెంట్ ఏమైంది అని..!!? ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఇప్పుడు ఎక్కడ కలిసిపోయాయి అని ప్రశ్నల వర్షంతో? రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆరు గ్యారెంటీలకు పంగనామాలు పెట్టి, 420 హామీలకు మంగళం పాడి వెయ్యి రోజుల పాలన అని ఊరేగుతున్నారు తప్ప ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయడం చేతకాని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ది వెయ్యి రోజుల పాలన కాదు,1000 రోజుల ప్రజా పీడన అని దుయ్యబట్టారు. ప్రజలను నమ్మించి వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును గ్రామ గ్రామాన వీధి వీధిన ప్రజలు తిరస్కరిస్తున్నారని రాబోయే కాలంలో ప్రజాక్షేత్రంలో కచ్చితంగా బుద్ధి చెప్పి తీరుతారని బానోత్ హరిప్రియ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆంగోతు బిందు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హర్సింగ్ నాయక్, తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు సిలివెరి సత్యనారాయణ, 11 వార్డు మాజీ కౌన్సిలర్ జెకె శీను, 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య,18 వార్డు మాజీ కౌన్సిలర్ ఫోబోలు స్వాతి కిరణ్, తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు లకావత్ దేవిలాల్ నాయక్, ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బండారి శీను, బయ్యారం మండల అధ్యక్షుడు తాత గణేష్, గార్ల మండల నాయకులు పొనుగంటి రాధాకృష్ణ, శీలం శెట్టి రమేష్, టేకులపల్లి సర్పంచ్ బోడో బాలు నాయక్, కిషన్ నాయక్, రామ నాయక్, కామేపల్లి మండలం నాయకులు ఆంటోనీ అచ్చయ్య ఇల్లందు పట్టణ మండల యువజన నాయకులు గిన్నారపు రాజేష్, సత్తా లహరి కృష్ణ, కాసాని హరి ప్రసాద్ యాదవ్, షేక్ చాంద్ పాషా, మహమ్మద్ యాకుబ్ పాషా, నీలం రాజశేఖర్, వార రమేష్,, రఘువీర్ రెడ్డి, నెమలి ధనలక్ష్మి, కటకం పద్మావతి, బాసాని రాములు, కొక్కు సరిత, కుంజ సతీష్, పింకీ లోదు, మిర్జా బేగా, మసూద్ రబ్, సామల రవితేజ, తోట లలిత శారద, కడగండ్ల నారాయణమ్మ, వీరస్వామి, గండమల రామకృష్ణ, ధర్మవత్ లాల్ సింగ్, సైదులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హత్యకు గురైన శిరీషా కుటుంబానికి పరామర్శ



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

అత్యాచారానికి గురై చంపబడిన శిరీషా కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ఓదార్చారు,పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముల్కలపల్లి మండలం చౌటిగూడెంకు చెందిన ఊకే శిరీషా హైదరాబాద్ లోని ఒక ఆస్పత్రిలో నర్స్ గా పని చేస్తూ అత్యాచారానికి గురై చంపబడిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కేటీఆర్ సూచనల మేరకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావులు బుధవారం చౌటిగూడెంలోని శిరీషా నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించారు. ఆ తర్వాత ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ కు ఫోన్ చేసి శిరీషా తల్లి రామలక్ష్మి,సోదరుడు శివరాంలతో మాట్లాడించారు. పుట్టెడు దుఃఖంతో ఉన్న వారిని కేటీఆర్ ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ దారుణానికి ఒడిగట్టిన రాక్షసుడిని కఠినంగా శిక్షించడం ద్వారా తమకు న్యాయం చేయాల్సిందిగా శిరీషా వారు కోరగా కేటీఆర్ స్పందించి ఈ దారుణ ఘటన గురించి అసెంబ్లీలో లేవనెత్తి తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తానని అభయమిచ్చారు. ఆపదలో ఉన్న మిమ్మల్ని ఓదార్చి మనోధైర్యాన్ని ఇవ్వడానికే రవిచంద్ర, నాగేశ్వరరావులు వచ్చారని,న్యాయం జరిగే వరకు మీ కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని కేటీఆర్ వారికి చెప్పారు. శిరీషా తల్లి రామలక్ష్మికి ఎంపీ రవిచంద్ర 50వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట బీఆర్ఎస్ నాయకులు ఉప్పల వెంకటరమణ,కాపు సీతామహాలక్ష్మి,సింధూ తపస్వి,ఉపాధ్యాయుల సూర్యప్రకాశరావు,మోరంపూడి అప్పారావు,పుష్పాల చందర్ రావు,మేకల వెంకటేశ్వర రావు, కొండవీటి రాజారావు,మేకల రాజేష్, గ్రామ సర్పంచ్ పద్మ తదితరులు ఉన్నారు.

# ఫుడ్ పాయిజన్‌తో ఆసుపత్రిలో చేరిన చిన్నారులను పరామర్శించిన. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,



అక్షర కలం / భద్రాచలం

భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డా,,తెల్లంవెంకట్రావుబుధవారంసందర్శించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎటపాక మండలం గొల్లగుప్ప గ్రామానికి చెందిన కొంతమంది చిన్నారులు ఫుడ్ పాయిజన్ కారణంగా భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని,వారినిపరామర్శించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వారికి అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. చిన్నారులకు మెరుగైన వైద్యం, అవసరమైన అన్ని వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. చిన్నారుల కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, పార్టీ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, రత్నం రమాకాంత్, చింతీరాల రవి కుమార్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, చింతాడి చిట్టిబాబు, పెద్దినేని శ్రీనివాస్, యండి జిందా, చాట్ల రవి, రసమళ్ల రాము, బషీర్, యూత్ నాయకులు గాడి విజయ్, పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి : ఖమ్మం టౌన్ ఏసీపీ

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:




సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. బుధవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉమేన్స్ డిగ్రీ కాలేజ్ లో సైబర్ జాగృతా దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్‌ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూ డదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నం బర్‌కు డయల్ చేయాలన్నారు. సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని అన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్ - వనపర్తి - నారాయణపేట
నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల

# ఇద్దరికి సీఎం సహాయనిధి.. రూ.3.75 లక్షల ఎల్‌ఓసీ

### ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేత

గద్వాల టౌన్ అక్షరకలం:

మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.3.75 లక్షల విలువైన ఎల్‌ఓసీ లెటర్లను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కేటీ దొడ్డి మండలం పాగుంట గ్రామానికి చెందిన కురువ గురుస్వామి కుమార్తె రూపకు రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ లెటర్‌ను, ధరూర్





మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన బి. రమేష్ కుమార్తె బి. గనన హరితకు రూ.1.25 లక్షల ఎల్‌ఓసీ లెటర్‌ను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనుకోని వైద్య ఖర్చులు భారంగా మారకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, సర్పంచ్ వడ్డే కృష్ణ, నాయకులు నవీన్‌రెడ్డి, నారాయణరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ

### విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సర్పంచ్ పవన్‌కుమార్‌రెడ్డి




గద్వాల్ టౌన్ అక్షరకలం:

జోగులాంబ గద్వాల జిల్లా కొండాపురం: విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కొండాపురం గ్రామ సర్పంచ్ ఎస్. పవన్‌కుమార్‌రెడ్డి అన్నారు. కొండాపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల వద్ద ప్రభుత్వం అందజేస్తున్న విద్యార్థుల యూనిఫాంలను సర్పంచ్ ఎస్. పవన్‌కుమార్‌రెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి చదువు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సర్పంచ్ స్వయంగా మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, వసతులు, ఇతర సమస్యలపై ఉపాధ్యాయులతో చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు, పౌష్టికాహారం అందేలా సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మాజీ ఎంపీటీసీ శేఖర్‌రెడ్డి, ఎస్. మల్లేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తతే అసలైన రక్షణ

### మోసానికి గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలి.. జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

గద్వాల్ టౌన్ అక్షరకలం:

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాల రూపాలు కూడా మారుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తమ వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని భద్రంగా ఉంచుకోవాలని జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, సూచించారు. ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే సైబర్ జాగ్రత్త దివాస్ లో భాగంగా బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే పోస్టర్లను ఎస్పీతో పాటు పోలీసు అధికారులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, ఆన్‌లైన్ షాపింగ్, యూపీఐ, నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ సేవలను వినియోగించే సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా సైబర్ నేరగాళ్లకు అవకాశంగా మారుతుందని హెచ్చరించారు.



తెలియని లింకులు, ఆకర్షణీయమైన ఆఫర్లు, నకిలీ వెబ్‌సైట్లు, ఫేక్ యాప్‌లు, మోసపూరిత ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్, బ్యాంకు వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. తెలియని వ్యక్తులు పంపే లింకుల ద్వారా యాప్‌లు డౌన్‌లోడ్ చేసుకోవద్దని, అనుమానాస్పద మెసేజ్‌లు, లింకులను ఓపెన్ చేయకూడదని సూచించారు. అవసరం లేని యాప్‌లకు కెమెరా, మైక్రోఫోన్, కాంటాక్ట్స్ వంటి అనుమతులు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలని చెప్పారు. ఆన్‌లైన్ షాపింగ్‌లో భారీ డిస్కౌంట్లు, తక్కువ ధరల పేరుతో వచ్చే ఆకర్షణీయమైన ఆఫర్లను నమ్మి మోసపోవద్దన్నారు. కొనుగోళ్ల కోసం నమ్మకమైన వెబ్‌సైట్లు, అధికారిక యాప్‌లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. ఎవరైనా ఫోన్ చేసి తాము బ్యాంకు అధికారి, యూపీఐ ప్రతినిధి లేదా ఇతర సంస్థల ప్రతినిధులమని చెప్పినా వెంటనే నమ్మవద్దని ఎస్పీ హెచ్చరించారు. యూపీఐ ద్వారా డబ్బు పొందడానికి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

**మోసానికి గురైతే ఆలస్యం చేయొద్దు**

సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని జిల్లా పోలీసులు సూచించారు. అధికారిక సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు నమోదు చేయవచ్చని తెలిపారు. ప్రజల భద్రతే లక్ష్యంగా సైబర్ నేరాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న దివ్యాంగులకు అత్యవసర వైద్య సహాయం -- జిల్లా కలెక్టర్

గద్వాల్ అక్షర కలం ప్రతినిధి



జిల్లాలో తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న దివ్యాంగులకు అత్యవసర వైద్య సహాయం పొందడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. వెన్నెముక సంబంధిత సమస్యలు, రక్త మార్పిడి అవసరమయ్యే పరిస్థితులు, కండరాల క్షీణత, సికిల్ సెల్ అనీమియా, మంచానికే పరిమితమైన దివ్యాంగులు, హీమోఫీలియా తదితర తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అర్హత కలిగిన దివ్యాంగులు అత్యవసర వైద్య సహాయం, ఔషధాల కొనుగోలు, ఎస్కార్ట్/అటెండెంట్ సహాయం, ఇతర అత్యవసర అవసరాల కోసం ప్రభుత్వ సహాయం పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు ఫారాలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రూమ్ నంబర్ +-33లో ఉన్న మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం నుంచి పొందవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు సదరం సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం/రేషన్ కార్డు, ఆధార్ కార్డు తదితర అవసరమైన పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తుదారుల వైద్య పరిస్థితిని సంబంధిత మెడికల్ బోర్డు ద్వారా మూల్యాంకనం చేయించడం జరుగుతుందని, మెడికల్ బోర్డు నివేదిక ఆధారంగా అర్హత కలిగిన వారికి ఆర్థిక సహాయం, అత్యవసర వైద్య సహాయం, ఔషధాల కొనుగోలుకు మరియు ఎస్కార్ట్/అటెండెంట్ సహాయం తదితర అవసరమైన సహాయాన్ని మంజూరు చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అర్హత కలిగిన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కోరారు.

## బీజేపీ కార్యాలయంపై దాడిని ఖండిస్తూ నిరసన

గద్వాల్ టౌన్ అక్షరకలం:

బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఎంపీ డీకే అరుణ సూచనతో, జిల్లా యువ నాయకురాలు డీకే స్నిగ్ధారెడ్డి పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో గద్వాల కేంద్రం వైఎస్ఆర్ చౌరస్తా లో ఈ నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ.. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం అత్యంత అప్రజాస్వామిక చర్య అని అన్నారు. రాజకీయంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో బీజేపీని ఎదుర్కొనే ధైర్యం లేకనే పార్టీ కార్యాలయంపై దాడికి పాల్పడ్డారని విమర్శించారు. పార్టీ కార్యాలయంపై దాడి చేయడం కేవలం బీజేపీపై దాడి చేయడం కాదని, ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేయడమేనని అన్నారు. కార్యాలయంపై సిరా పోయడం, విధ్వంసానికి పాల్పడటం వంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అధికార



పార్టీకి చెందిన కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించడం సిగ్గుచేటని విమర్శించారు. దాడులకు పాల్పడిన వారిని గుర్తించి వెంటనే కేసులు నమోదు చేసి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నల్గొండ జిల్లాలో బీజేపీ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై జరిగిన దాడిని కూడా ఆయన ఖండించారు. ఘటనను పరిశీలించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు వెళు న్న సమయంలోనూ దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకపోవడం, అరెస్టులు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, అధికార పార్టీకి చెందిన వారు దాడులకు పాల్పడినా పోలీసులు చట్టాన్ని సమానంగా అమలు చేయాలని రామాంజనేయులు అన్నారు. లేనిపక్షంలో ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బండల వెంకటరాములు, అక్కల రమాదేవి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా మహిళా మోర్చా సమత మధుగౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు దరూర్ కిష్టన్న, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు పవన్, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఇసాక్, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్, కౌన్సిలర్ చంద్రశేఖర్, మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి, శ్రీనివాసులు, తిమ్మారెడ్డి, సురేష్, మహిళా మోర్చా భారతి, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ, సద్దల కృష్ణ, పరమేశ్వరరెడ్డి, నరసింహశెట్టి, వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 18 గంటల కరెంటు కోసం రైతుల ధర్నా

### కె.టి.దొడ్డి మండలం నందిన్నె సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన..

### రైతులకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల్ టౌన్ అక్షరకలం:

రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి వెంటనే ధర్నా ప్రదేశానికి చేరుకుని రైతులకు సంఘీభావం తెలిపారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. రైతుల ఆందోళన తీవ్రతను గుర్తించిన విద్యుత్ శాఖ ఎస్ఈ, డీఈ అధికారులు సైతం ధర్నా ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. రైతులకు ఎదురవుతున్న విద్యుత్ సమస్యలను పరిశీలించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో 18 గంటల విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, చుట్టుపక్కల గ్రామాల్లో రైతులు మోటార్ల ద్వారా పొలాలకు నీటిని అందిస్తున్నారని తెలిపారు.



ప్రస్తుతం రాత్రి వేళల్లో సుమారు 12 గంటల విద్యుత్ సరఫరా జరుగుతున్నప్పటికీ, రైతులు 18 గంటల విద్యుత్ కోరుతున్నారని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో లో-వోల్టేజ్ సమస్యతో విద్యుత్ సరఫరా సక్రమంగా జరగడం లేదని, గంగంపల్లి సమీపంలోని 50 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సమస్య కారణంగా సుమారు 16 కేవీ పరిధిలోని రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమస్యను ప్రభుత్వం, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు వారం, పది రోజుల్లో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వర్షాకాలంలో సరైన సమయంలో వర్షాలు లేకపోవడం, ఎల్‌నినో ప్రభావం వంటి కారణాలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కుంటల్లో నీటిని నిల్వ చేసి దశలవారీగా పంటలకు అందిస్తున్న తరహాలోనే విద్యుత్ సరఫరాను కూడా ప్రభుత్వం మెరుగుపరచాలని కోరారు. రైతులకు 18 గంటల విద్యుత్ అందితే వ్యవసాయం బలోపేతమవుతుందని, రైతు అభివృద్ధి చెందితే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. అధికారులు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రఘువర్ధన్‌రెడ్డి, సర్పంచులు, నాయకులు ఊరుకుందు, యుగేందర్‌గౌడ్, రంగారెడ్డి, గోపి, తిక్కన, వీరేష్, మహదేవ్, యూత్ అధ్యక్షుడు మల్లేష్‌గౌడ్‌తో పాటు రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల రీసర్వేను పకడ్బందీగా నిర్వహించాలి.

### లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలి.

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

గద్వాల్ అక్షర కలం ప్రతినిధి

జిల్లాలోని గ్రామాల భూముల రీసర్వే ప్రక్రియను కచ్చితత్వంతో, పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సర్వే అధికారులను ఆదేశించారు. బుధవారం గద్వాల పట్టణ శివారులోని సంగాల గ్రామపంచాయతీకి సంబంధించిన రీసర్వే పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. రీసర్వేలో భాగంగా ముందుగా గ్రామ సరిహద్దులను కచ్చితంగా గుర్తించి డీమార్కేషన్ చేయాలని సూచించారు. సరిహద్దుల నిర్ధారణకు అందుబాటులో ఉన్న పాత రికార్డులతో పాటు క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించాలని తెలిపారు. అనంతరం సర్వే నంబర్ల వారీగా



భూములను గుర్తించి పార్సిళ్లుగా రూపొందించాలన్నారు. ప్రభుత్వ భూములు, రహదారులు, గ్రామకంఠం, అసైన్డ్ భూములు, చెరువులు, కుంటలు, గట్లు, తదితరాలను ప్రత్యేకంగా గుర్తించి రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. సంబంధిత రెవెన్యూ రికార్డులను ఆధారంగా తీసుకుని క్షేత్రస్థాయిలో భౌతిక పరిస్థితులతో సరిపోల్చాలని సూచించారు. రీసర్వేలో రోవర్, జీపీఎస్, తదితర సాంకేతిక పరికరాలను సక్రమంగా వినియోగించాలని తెలిపారు. సర్వే సమయంలో ప్రతి పాయింట్‌కు సంబంధించిన భౌగోళిక వివరాలు కచ్చితంగా నమోదు అయ్యేలా చూడాలన్నారు. పాయింట్లను నమోదు చేసే సమయంలో అవసరమైన సమయం తీసుకుని సిగ్నల్ స్థిరంగా వచ్చిన తర్వాతే తుది పాయింట్‌ను నిర్ధారించాలన్నారు. గ్రామంలో ప్రైవేట్ భూముల సర్వే చేపట్టే తేదీని ముందుగానే సంబంధిత రైతులకు తెలియజేయాలని సూచించారు. సంబంధిత రైతులు తమ పొలాల వద్ద అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతుల సహకారంతో సర్వే పనులను వేగంగా, వివాదాలకు తావులేకుండా పూర్తి చేయవచ్చన్నారు. రికార్డుల్లో ఉన్న వ్యక్తి, క్షేత్రస్థాయిలో భూమిని అనుభవిస్తున్న వ్యక్తి వేర్వేరుగా ఉన్న సందర్భాల్లో నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. వారికి తమ ఆధారాలు, అభ్యంతరాలు సమర్పించేందుకు అవకాశం కల్పించి, నిర్ణీత గడువులోగా వాటిని పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే జీపీఎస్, సర్వే తదితర అంశాల్లో శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్లు అందుబాటులో ఉన్నందున వారిని రీసర్వే పనుల్లో సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. కేటాయించిన సిబ్బంది పనిలో పూర్తిస్థాయిలో పాల్గొనేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహించే సిబ్బందికి మెమోలు, షోకాజ్ నోటీసులు ఇస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ పర్యటనలో జిల్లా సర్వే ఏడి నూకరాజు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ గోవిందు, తదితరులున్నారు.

## అనవసర పత్రాలు ఇవ్వాలని ఓటర్లను ఇబ్బంది పెట్టొద్దు.

### ఎస్ఐఆర్ మార్గదర్శకాలకు అనుగుణంగానే ధ్రువపత్రాలు సేకరించాలి.

### ఏ, బీ, సీ కేటగిరీలపై బిఎల్ఓలకు స్పష్టత ఉండాలి.

### నోమ్యాపింగ్, అనామిలిస్ జాబితా ఓటర్ల పరిశీలనలో కలెక్టర్ ఆదేశాలు.

గద్వాల్ అక్షర కలం ప్రతినిధి

మ్యాపింగ్ కానీ, అనామిలిస్ జాబితాలో ఉన్న ఓటర్లతో అనవసర ధ్రువపత్రాలు సేకరించకుండా, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారమే పత్రాలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం గద్వాలలోని 30వ, 16వ వార్డులకు సంబంధించి 250, 255, 256 పోలీస్ స్టేషన్ల పరిధిలో బిఎల్ఓ లు నిర్వహిస్తున్న హియరింగ్ ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఓటర్ల నుంచి సేకరించిన ధ్రువపత్రాలను పరిశీలించిన కలెక్టర్ కొందరి నుంచి అవసరానికి మించి పత్రాలు తీసుకుంటున్న విషయాన్ని గుర్తించారు. ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల్లో లేని డాక్యుమెంట్స్ ను ప్రజలను అడగవద్దని బిఎల్ఓ లకు స్పష్టం చేశారు. అనవసరమైన జిరాక్స్‌ల కోసం ప్రజలు డబ్బులు ఖర్చు చేయడంతో పాటు, ఒకే పని కోసం పలుమార్లు తిరగాల్సిన పరిస్థితి రాకూడదన్నారు. ప్రతి నో మ్యాపింగ్ కేసును ముందుగా ఏ, బీ, సీ కేటగిరీలుగా సరిగ్గా గుర్తించాలని సూచించారు. ఏ కేటగిరీకి ఎన్ని పత్రాలు అవసరమో సిబ్బంది స్పష్టంగా తెలుసుకోవాలన్నారు. అవసరమైన పత్రాల కంటే ఎక్కువ తీసుకోవడం వల్ల తర్వాత ఆన్‌లైన్ పరిశీలనలో సమస్యలు, తిరస్కరణలు ఏర్పడి సిబ్బందికి రెట్టింపు పని అవుతుందని పేర్కొంటూ సరైన అవగాహన, స్పష్టతతో ముందుకెళ్లాలన్నారు. మ్యాపింగ్ కానీ జాబితాలో ఉన్న ఓటర్ల ఇంటికి వెళ్లి నోటీసు అందజేసిన తర్వాత అవసరమైన పత్రాల గురించి వివరించి సేకరించాలని ఆదేశించారు. ప్రజలకు మొదటి దశలోనే స్పష్టంగా సమాచారం ఇవ్వాలని, పత్రం మిస్ కావడం లేదా అనవసరమైన పత్రం తీసుకోవడం వల్ల వారిని పలుమార్లు తిప్పించుకునే పరిస్థితి ఉండకుండా వ్యవహరించాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తిస్థాయిలో స్పష్టత లేని క్షేత్రస్థాయి సిబ్బందికి మరోసారి సమగ్రంగా శిక్షణ ఇవ్వాలని అదనపు ఏఈఆర్ఓ ను ఆదేశించారు. ఏ, బీ, సీ కేటగిరీల గుర్తింపు, అవసరమైన ధ్రువపత్రాలు, ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే విధానంపై సమగ్రంగా అవగాహన కలిగించాలని సూచించారు. సందేహాస్పద కేసులను వెంటనే తిరస్కరించకుండా, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం తగిన నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో కౌన్సిలర్లు వేదవతి, చంద్రశేఖర్, అదనపు ఏఈఆర్ వో సతీష్, సూపర్వైజర్ లు మృదుల, తిమ్మప్ప, బిఎల్వోలు వెంకట నరసమ్మ, మంజుల రాణి, సునీత, తదితరులున్నారు.



# రంగారెడ్డి జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**అక్షరకలం :రంగారెడ్డి**

రంగారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి బుధవారం కొందుర్గ్ మరియు చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, రోగుల హాజరు, సిబ్బంది విధుల నిర్వహణ, మందుల నిల్వలు, ల్యాబొరేటరీ సేవలు, ప్రసవ సేవలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ



ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఆసుపత్రిలో పారిశుద్ధ్య ప్రమాణాలను పాటించాలని, రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ స్వర్ణ కుమారి సూచించారు.

## షాద్‌నగర్ ఆర్డీఓ కార్యాలయంలో రెవెన్యూ అంశాలపై సమగ్ర సమీక్ష

**రంగారెడ్డి: అక్షర కలం**



రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ చంద్రా రెడ్డి షాద్‌నగర్ ఆర్డీఓ కార్యాలయంలో షాద్‌నగర్ డివిజన్‌కు సంబంధించిన వివిధ రెవెన్యూ అంశాలపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ రెవెన్యూ అంశాలు, సర్వే సంబంధిత పనుల పురోగతి తదితర అంశాలను సమీక్షించారు. పెండింగ్ పనులను ప్రాధాన్యతతో చేపట్టి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు రెవెన్యూ సేవలు సత్వరంగా అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో షాద్‌నగర్ ఆర్డీఓతో పాటు సంబంధిత డివిజనల్ తహసీల్దార్లు, ఏ డి ఎస్ ఎల్ ఆర్ , డి సి ఎస్ ఓ , డి ఎం సి ఎస్ , మండల సర్వేయర్లు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పంద పద్ధతిన పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా ఎం దేవోజీ

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02:**

ప్రభుత్వ వైద్య కళాశాలలో ఒప్పంద పద్ధతిన పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా ఎం దేవోజీ ప్రకటనలో తెలిపారు. ఒప్పంద ప్రాతిపదికన మార్చి 31, 2027 వరకు వాస్తవ అవసరం ఆగిపోయే వరకు, రెగ్యులర్ పోస్టులు భర్తీ అయ్యే వరకు ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ట్యూటర్ల పోస్టుల నియామకం కోసం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సెప్టెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు హాజీపూర్ మండలం గుడిపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నోటిఫికేషన్, అందుబాటులో ఉన్న పోస్టుల పూర్తి వివరాలు, దరఖాస్తు ఫారమ్ కళాశాల వెబ్ సైట్ ఫ్ట్రిజూం://ఙఙఙ.స్త్రఎఎఝఅఎష్ట్రవతీఖుశ్రీ.శీతీస్త్ర/లో సంప్రదించాలని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్న సిరిసిల్ల

## రేకుర్తి బస్తీ దవాఖానలో డీఎంహెచ్ఓ తనిఖీ



**కరీంనగర్, సెప్టెంబర్ 02 ( అక్షర కలం ):**

రేకుర్తి బస్తీ దవాఖానను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజగోపాల్‌రావు మంగళవారం సందర్శించారు. హాజరు, ఓపీ, ఎన్‌సీడీ రిజిస్టర్లతో పాటు ఫార్మసీ స్టోర్స్, టీకాల నిల్వ కేంద్రం, ఐఎల్ఆర్ ఉష్ణోగ్రత రికార్డులను పరిశీలించారు. గ్రామస్థాయిలో ప్రతి వారం ఫీవర్ సర్వే, వైద్య శిబిరాల నిర్వహణపై సమీక్షించాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తూ పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పాము, కుక్క కాటుకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గర్భిణుల పరీక్షలు, అభా కార్డుల నమోదు పెంచాలని, 14 ఏళ్లు నిండిన బాలికలకు హెచ్‌పీవీ టీకాలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ లావణ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లందకుంట పి ఆర్ టి యు తెలంగాణ నూతన కార్యవర్గం ఎన్నిక



**ఇల్లందకుంట, సెప్టెంబర్ 02 ( ప్రజాజ్యోతి ):**

ఇల్లందకుంట మండల పి ఆర్ టి యు తెలంగాణ శాఖ సర్వసభ్య సమావేశం జమ్మికుంటలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కలికోట జయప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా పల్లె రాములు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా భూపతి కృష్ణమూర్తి, మహిళా అసోసియేట్ ప్రెసిడెంట్‌గా భూపతి వరలక్ష్మి, ఉపాధ్యక్షుడిగా మేకల తిరుపతిరెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షురాలిగా జె. రాధికారాణి, కార్యదర్శులుగా ఈ. శ్రీనివాస్, సీహెచ్. రామకృష్ణ, మహిళా కార్యదర్శులుగా టి. శ్రీదేవి, ఎండీ. రేష్మ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను సంఘం సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పెండింగ్ బిల్లులు, డీఏలు వెంటనే అందేలా చర్యలు చేపట్టడంతో పాటు పీఆర్సీ అమలుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా, రాష్ట్ర నాయకులు, వివిధ మండలాల బాధ్యులు, పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య నిధులపై అనుమానాల మబ్బులు..!

### నిధులు స్వాహా చేశారంటూ ఆరోపణలు.. గత ఫిర్యాదులపై చర్యలు ఎక్కడ?

### పదవీకాలం ముగిసినా కొనసాగుతున్నారంటూ విమర్శలు.. అధికారుల తీరుపై ప్రశ్నలు

**గద్వాల్ అక్షర కలం ప్రతినిధి**

జోగులాంబ గద్వాల జిల్లాలోని మహిళా సమాఖ్యలకు సంబంధించిన నిధుల వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ధరూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళా సంఘ నాయకురాలిపై నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ ఆరోపణలు, పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా విచారణ జరిగి నిజానిజాలు తేలాల్సి ఉంది. ధరూర్ మండల మహిళా సమాఖ్య పరిధిలో సుమారు రూ.కోటి విలువైన పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని సమాచారం. అందులో మొదటి విడతగా సుమారు రూ.25 లక్షలు విడుదలైనట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ నిధుల వినియోగం, పనుల పురోగతి, లబ్ధిదారుల వివరాలు, ఖర్చుల లెక్కలు తదితర అంశాలపై పూర్తి పారదర్శకత ఉండాలని మహిళా సంఘ సభ్యులు కోరుతున్నారు.

**సభ్యులతో చర్చించకుండానే నిధుల వ్యవహారమా?**

మొదటి విడతగా విడుదలైన నిధుల విషయంలో మహిళా సంఘంలోని సభ్యులందరితో సమగ్రంగా చర్చించకుండా నిర్ణయాలు తీసుకున్నారంటూ కొందరు సభ్యులు ఆరోపిస్తున్నట్లు సమాచారం. నిధులు ఎక్కడికి వెళ్లాయి? ఏ పనులకు ఖర్చు చేశారు? ఎవరి ఖాతాల్లోకి బదిలీ అయ్యాయి? పనులు వాస్తవంగా జరిగాయా? అనే ప్రశ్నలు ప్రస్తుతం వినిపిస్తున్నాయి. మహిళా సమాఖ్యకు ప్రభుత్వం మంజూరు చేసిన మొత్తం నిధులు ఎంత? ఇప్పటి వరకు ఎంత విడుదలయ్యాయి? ఎంత ఖర్చయ్యాయి? ఇంకా ఎంత మొత్తం మిగిలి ఉంది? అనే వివరాలను అధికారులు బహిరంగంగా వెల్లడించాలని సభ్యులు, ప్రజలు కోరుతున్నారు.

**గతంలోనూ నిధుల దుర్వినియోగంపై ఆరోపణలా?**

సదరు మహిళా నాయకురాలు గతంలో ఓ గ్రామంలో మహిళా సంఘ నాయకురాలిగా కొనసాగుతూ, అక్కడి ఐకేపీ కేంద్రం నిర్వహణలో నిధులను దారి మళ్లించారంటూ ఆరోపణలు వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవహారంపై కొందరు అధికారులు, సంబంధిత శాఖలకు ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. అయితే అప్పట్లో ఫిర్యాదులు వచ్చినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకున్నారో అధికారులు వెల్లడించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు అంటున్నారు. గత ఆరోపణలపై విచారణ జరిగిందా? జరిగితే నివేదిక ఏమిటి? ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే విషయాలను సంబంధిత అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

**అధికార పార్టీ నేతల అండ ఉందన్న ఆరోపణలు**

సదరు నాయకురాలికి అధికార పార్టీకి చెందిన కొందరు ప్రజాప్రతినిధులు, నాయకులతో సన్నిహిత సంబంధాలు



ఉన్నాయని, అందువల్లే అధికార యంత్రాంగం చర్యలకు వెనుకంజ వేస్తోందంటూ కొందరు ఆరోపిస్తున్నట్లు సమాచారం. ఫిర్యాదులు చేసిన వారిపై ఫిర్యాదులు వెనక్కి తీసుకోవాలని ఒత్తిళ్లు వచ్చినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి సంబంధిత వ్యక్తుల వివరణ, అధికారుల స్పందన వెలువడాల్సి ఉంది. ఆరోపణలు నిజమా? లేక వ్యక్తిగత కక్షలతో చేస్తున్నవా? అనే విషయంపై సమగ్ర విచారణ ద్వారానే స్పష్టత రావాల్సి ఉంది.

**విలాసవంతమైన భవంతిపై కూడా ఆరోపణలు**

మహిళా సమాఖ్యకు సంబంధించిన నిధుల దుర్వినియోగం ద్వారా పెద్ద మొత్తంలో ఆస్తులు కూడబెట్టారంటూ కొందరు వ్యక్తులు ఆరోపిస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లా కేంద్రంలో బహుళ అంతస్తుల విలాసవంతమైన భవనం నిర్మించారని, ఖరీదైన వాహనాల్లో తిరుగుతున్నారని కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఇవి ప్రస్తుతం నిర్ధారణ కాని ఆరోపణలు మాత్రమే. సదరు ఆస్తులు, భవనం, వాహనాల కొనుగోళ్లకు సంబంధించిన ఆదాయ వనరులు ఏమిటన్నది సంబంధిత శాఖలు విచారణ చేస్తేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**పదవీకాలం ముగిసినా కొనసాగుతున్నారన్న విమర్శలు**

మరోవైపు సదరు మహిళా సంఘ నాయకురాలి పదవీకాలం ముగిసి దాదాపు ఆరు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇప్పటికీ అదే పదవిలో కొనసాగుతున్నారంటూ కొందరు మహిళా సంఘ సభ్యులు ఆరోపిస్తున్నారు. పదవీకాలం ముగిసిన తర్వాత కూడా ఆమె ఎలా కొనసాగుతున్నారు? అందుకు సంబంధించి నిబంధనలు ఏమిటి? అధికారుల అనుమతి ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అంతేకాకుండా అధికారులతో, ప్రజలతో, మహిళా సంఘ సభ్యులతో ఆమె వ్యవహరించే తీరుపై కూడా విమర్శలు వ్యక్తమవుతున్నట్లు సమాచారం. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అమర్యాదగా మాట్లాడుతున్నారంటూ కొందరు సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

**సమగ్ర విచారణ జరిపితే నిజాలు వెలుగులోకి..**

మహిళా సమాఖ్య నిధుల విషయంలో వస్తున్న ఆరోపణలు, గతంలో వచ్చిన ఫిర్యాదులు, పదవీకాలం ముగిసిన తర్వాత కూడా కొనసాగుతున్నారన్న ఆరోపణలు, ఆస్తుల పెరుగుదలపై వస్తున్న అనుమానాలన్నింటిపైనా జిల్లా స్థాయి అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని మహిళా సంఘ సభ్యులు, ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ నిధులు ప్రజల సంక్షేమం కోసం కేటాయించినవే కావడంతో వాటి వినియోగంలో పూర్తి పారదర్శకత ఉండాల్సిన అవసరం ఉంది. నిధుల దుర్వినియోగం జరిగి ఉంటే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు నిరాధారమైతే వాటిని కూడా అధికారికంగా ఖండించి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. మహిళా సమాఖ్య నిధులపై ఉన్న అనుమానాలకు అధికారుల విచారణ ఎప్పుడు తెరదించనుంది? గత ఫిర్యాదులపై తీసుకున్న చర్యలేమిటి? పదవీకాలం ముగిసిన వ్యక్తి ఇంకా పదవిలో కొనసాగుతున్నారా? అన్న ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది.

## వృద్ధాశ్రమంలో లో పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు



**హుజురాబాద్,సెప్టెంబర్02 ( అక్షర కలం ):**

హుజురాబాద్ నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను బుధవారం ఇల్లందకుంట లోని వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వృద్ధాశ్రమం, దివ్యాంగుల ఆశ్రమంలో వృద్ధులు, దివ్యాంగుల సమక్షంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. పవన్ కల్యాణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు భైరగోని అరవింద్‌గౌడ్, ఎలుకపెల్లి శివ, పారాందుల క్రాంతి, జంపాల పవన్, దాసారపు చిరంజీవి, పవన్ సాయి, అయోధ్య, రాజానర్సింహా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య సేవలపై భరోసా కల్పించడమే లక్ష్యం

మేడ్చల్, సెప్టెంబర్ 2 ( అక్షరకలం): ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంచడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యమైన వైద్యం అందుతోందనే భరోసా కల్పించడమే లక్ష్యంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కె. ఆనంద్ కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. సాధారణ తనిఖీలకు భిన్నంగా అధికారి హోదాను పక్కనపెట్టి స్వయంగా వైద్యుడిగా రోగి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. రోగితో నేరుగా మాట్లాడి ఆరోగ్య సమస్యను తెలుసుకుని అవసరమైన వైద్య సలహాలతో పాటు తగిన మందులను సూచించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని రోగుల రిజిస్టర్లు, వైద్య రికార్డులు, మందుల నిల్వలు, సేవల నిర్వహణ తదితర



అంశాలను పరిశీలించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి రోజువారీగా అందిస్తున్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించడంతో పాటు ప్రతి రోగికి సమయానికి, గౌరవంగా, నాణ్యమైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో అందుతున్న వైద్య సేవలపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని డా. కె. ఆనంద్ సూచించారు.

## సైబర్ మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02:

సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ సూచించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలు, విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న సైబర్ జాగరూకత దివస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లాలోని మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించగా,
ఈ కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్ మాట్లాడుతూ, సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా




ఉండేందుకు తెలియని లింకులపై క్లిక్ చేయకూడదని, ఓటీపీ, ఏటీఎం పిన్, పాస్‌వర్డ్, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ తెలియజేయకూడదని సూచించారు. అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు, లింకులు సోషల్ మీడియా ఖాతాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక సైబర్ అవగాహన కల్పించారు. రానున్న వినాయక చవితి, గణేష్ ఉత్సవాల నేపథ్యంలో ఆన్ లైన్ విరాళాల పేరుతో జరిగే మోసాలు, నకిలీ లింకులు, ఫేక్ సోషల్ మీడియా ఖాతాలు, డిజిటల్ చెల్లింపుల మోసాలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు ప్రత్యేకంగా రూపొందించిన సైబర్ అవగాహన పోస్టర్లను విడుదల చేశారు. ఉత్సవాల సమయంలో ప్రజలు ఆన్ లైన్ చెల్లింపులు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ధృవీకరించని వ్యక్తులు లేదా ఖాతాలకు డబ్బులు పంపవద్దని సూచించారు. ఈ అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం సీసీపీఎస్ ఏసీపీ రంగారెడ్డి మాట్లాడుతూ, డిజిటల్ మోసాలు, పెట్టుబడి మోసాలు,ఆన్ లైన్ మోసాలు తదితర సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ కు సమాచారం అందించాలని సూచించారు. అప్రమత్తతే సైబర్ నేరాలకు అడ్డుకట్ట అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించి, ఇతరులకు సైతం అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. సైబర్ క్రైమ్ సీఐ శ్రీనివాస్, ఆర్ఈ సంపత్, ఎస్ఐ మధుసూదన్, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్ - మంచిర్యాల

# పేదల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్సార్

**మందమర్రి, సెప్టెంబర్ 02 అక్షర కలం:**

పేద ప్రజల సంక్షేమానికి దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని, ఆయన చేసిన సేవలతో ఆయన పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజు లు తెలిపారు. బుధవారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17 వర్ధంతి సందర్భంగా పట్టణంలోని 11వ వార్డులో ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, వైఎస్సార్ పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో చారిత్రాత్మక కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. వైఎస్సార్ హయాంలో 108 అత్యవసర అంబులెన్స్ సేవలు, ఆరోగ్యశ్రీ, 2 రూపాయలకే కిలో బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, పావలా వడ్డీ రుణాలు, రైతులకు ఉచిత విద్యుత్, మహిళల స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం, పెన్షన్ల పెంపు వంటి అనేక



సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి, ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువచ్చారని వివరించారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తూ జలయజ్ఞం చేపట్టారని, పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేసి, వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యకు అవకాశం కల్పించారని తెలిపారు. పేదలకు సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్లు, మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు 108 సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. పేదవాడి కష్టాన్ని తన కష్టంగా భావించి రైతు సంక్షేమం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, మహిళా సాధికారత వంటి అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చిన ప్రజా నాయకుడిగా వైఎస్సార్ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారన్నారు. ఆయన మరణించి సంవత్సరాలు గడిచినా, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన ప్రతి కుటుంబం ఆయనను నేటికీ స్మరించుకుంటుందని, పేద ప్రజల కోసం వైఎస్సార్ చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని తెలిపారు. వైఎస్సార్ ప్రజాసేవా స్ఫూర్తి, పేదల పట్ల ఆయన చూపిన ప్రేమ, సంక్షేమ దృక్పథం నేటి తరాలకు సైతం ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఎండి అబీద్, ఎండి జావీద్ పాషా లు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ యువ నేత బట్టు రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు



**మందమర్రి, సెప్టెంబర్ 02 అక్షర కలం:**

పట్టణ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు బట్టు రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బట్టు రాజ్ కుమార్ క్యాతనపల్లిలోని బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షుడు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నివాసంలో బాల్క సుమన్ ను కలిసి, ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ రాజ్ కుమార్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్ల ప్రజాసేవలో కొనసాగాలని, మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, టిబిజికేఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెన్నూరు నిరసన ర్యాలీ కి తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



**మందమర్రి, సెప్టెంబర్ 02 అక్షర కలం:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమై, 420 మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి 1000 రోజుల పాలన సాగించిందని నిరసిస్తూ జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం చెన్నూరు పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహం నుండి అంబేద్కర్ చౌక్ వరకు నిర్వహిస్తున్న నిరసన ర్యాలీకి పట్టణం నుండి బీఆర్ఎస్, టిబిజికేఎస్ శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజలను మోసం చేసిన పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమాల్లో ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, టిబిజికేఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు అధ్యక్షులు, యువజన, విద్యార్థి, సోషల్ మీడియా నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న ద్విచక్ర వాహనాలపై పోలీసుల కొరడా

**మందమర్రి, సెప్టెంబర్ 02 అక్షర కలం:**

పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దాలు చేస్తూ ప్రజలకు, వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్న 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సైలెన్సర్లను మోడిఫై చేసి, తీవ్ర శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న బైక్ లపై బుధవారం పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. పట్టుబడిన వాహనాలకు అమర్చిన మోడిఫైడ్ సైలెన్సర్లను తక్షణమే తొలగించి, సంబంధిత యువతకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ, ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తొలగించి, మోడిఫై చేసి అధిక శబ్దాలు చేస్తూ, డ్రైవింగ్ చేయడం చట్టరీత్యా నేరమని దీనివల్ల వృద్ధులు, చిన్న పిల్లలు, రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇటువంటి ఉల్లంఘనలపై నిరంతరం ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలు సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించవద్దని, ప్రశాంత వాతావరణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతిభ ఉపకార వేతన పరీక్షకు దరఖాస్తు గడువు పొడిగింపు

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి చంద్రయ్య**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02:**



జాతీయ ఆదాయ ఆధారిత ప్రతిభా ఉపకార వేతన పథకం క్రింద 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన పరీక్ష దరఖాస్తు గడువు పొడిగించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి చంద్రయ్య ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ప్రభుత్వ ఎయిడెడ్, వసతి సౌకర్యం లేని మోడల్ పాఠశాలలలో 2026--27 విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు సెప్టెంబర్ 5వ తేదీ లోగా ఆన్‌లైన్ లో ఫ్ట్రిజూ/ఎంఎ్.వశ్రీఖఅస్త్రుఖఖు.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సెప్టెంబర్ 8వ తేదీలోగా జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఆన్‌లైన్ అప్లికేషన్ల హార్డ్ కాపీలను అందజేయాలని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎక్కువ మంది విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జనరల్, బిసి విద్యార్థులు 100 రూపాయలు, ఎస్సి, ఎస్టి, దివ్యాంగ విద్యార్థులు 50 రూపాయలు ఆన్లైన్ లో రుసుము చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. నవంబర్ 2025లో ఈ పథకం క్రింద ఎంపిక కాబడి ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు నూతనంగా, గతంలో ఎంపిక కాబడి ప్రస్తుతం 10, 11, 12 తరగతులు చదువుతున్న విద్యార్థులు రెన్యువల్ కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసేందుకు సెప్టెంబర్ 30వ తేదీ వరకు గడువు పొడిగించడం జరిగిందని తెలిపారు. ఆన్ లైన్ లో చేసిన దరఖాస్తులను పాఠశాల స్థాయి నోడల్ అధికారి అక్టోబర్ 15వ తేదీలోగా ఆన్ లైన్ లో పరిశీలించి జిల్లా విద్యాధికారి కార్యాలయంలో హార్డ్ కాపీ అందించాలని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02:**



ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల సామాజిక ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజారోగ్యం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఆసుపత్రి ప్రహరీ గోడ నిర్మాణం, రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆసుపత్రి అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని తెలిపారు. ఆసుపత్రి ప్రహరీ గోడను అనుకొని ఏర్పాటు చేసిన టేలాను వెంటనే తొలగించాలని, అనుమతి లేకుండా టేలా ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెన్నూరు పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి, పనులను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ తో కలిసి సందర్శించి పాఠశాలలోని సిబ్బంది హాజరు పట్టిక, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పాఠశాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని తెలిపారు. పాఠశాలలో విద్యారుల సంఖ్య పెంపొందించాలని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో ఒక వాట్సాప్ గ్రూప్ తయారుచేసి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, గైర్హాజరు, ఇతర సంబంధిత అంశాలను ప్రతిరోజు అందించాలని తెలిపారు. మండలంలోని కత్తరశాల గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి మండల తహశీల్దార్ మల్లికార్జున్ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ, ఓటర్లు సమర్పించిన వివరాల పరిశీలన అంశాలను పరిశీలించారు. మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు అందించిన నోటీసులకు సంబంధించి వారు సమర్పించిన ధృవపత్రాలను పరిశీలించి భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొని ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామంలో నిర్మిస్తున్న విఓ భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. గ్రామంలో నెలకొన్న ఇసుక కొరత సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మండలంలోని సోమనపల్లిలో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, పనులను వేగవంతం చేసి నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, విద్యా సౌకర్యాలు అందేలా పనులను చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

## రీ-సర్వే, ఎస్ఐఆర్ ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02:**



జిల్లాలో కొనసాగుతున్న రీ- సర్వే, ఎస్ఐఆర్ ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. బుధవారం జిల్లాలోని కోటపల్లి మండలం ఆయెపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీ-సర్వే పనులను మండల తహశీల్దార్ రాఘవేంద్ర తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టిన రీ-సర్వే ప్రక్రియలో నిర్దేశిత విధానాలను తప్పనిసరిగా పాటించాలని, ఫీల్డ్ రిజిస్టర్, విలేజ్ రిజిస్టర్‌లలో వివరాలు నమోదు చేస్తూ, సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, రీ-సర్వే పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కోటపల్లి మండలం అల్గావ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో తహశీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ లో భాగంగా చేపట్టిన విచారణను పరిశీలించి ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం భీమారం మండలం అంకుశాపూర్ గ్రామంలోని సమతా అగ్రో ఇండస్ట్రీస్ ను తహశీల్దార్ సదానందం తో కలిసి సందర్శించి, పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్ బియ్యం వివరాలను అడిగి తెలుసుకొని, సిఎంఆర్‌కు సంబంధించిన పెండింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని ప్రతిపాదిత నూతన మండల రెవెన్యూ కార్యాలయం నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. రీ-సర్వే పనులను సమీక్షించి, సర్వేకు సంబంధించిన వివరాలను ఫీల్డ్ రిజిస్టర్‌లో నమోదు చేయడంతో పాటు, అన్ని సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలులో వేగం పెంచాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02:**



ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో వేగం పెంచి, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండలంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ, విద్యా కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. చిత్తాపూర్ గ్రామపంచాయతీలో నిర్మాణంలో ఉన్న విఓ భవన నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న సేవలను పరిశీలించి, మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. బేస్‌లైన్ పరీక్షల ఫలితాలను పరిశీలించి, విద్యార్థుల అభ్యసన స్థాయికి అనుగుణంగా బోధనా ప్రణాళికలు రూపొందించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామపంచాయతీలో ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ, ఫారాల స్వీకరణ, వివరాల నమోదు తదితర అంశాలపై సమీక్షించారు. అవసరమైన పత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని, ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో పంట కుంట నిర్మాణ పనులను పరిశీలించి, గ్రామస్థులతో మాట్లాడి పంట కుంట వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వర్షపు నీటిని సంరక్షించుకోవడంతో పాటు వ్యవసాయ అవసరాలకు నీటి లభ్యత పెంచుకునేందుకు సమన్వయంతో కృషి చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955